వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 27, నవంబర్ 2023 16 పేజీలు


## ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి



**హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

*ప్రభాతవార్త- సుబేదారి:*

ఈ నెల 30వ తేదిన జరుగనున్న ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వ హించేందుకు ఎన్నికల నోడల్ అధికారులు సన్నద్ధం కావాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వరంగల్

16లో..




- ప్రభుత్వం ఏర్పడగానే గిరిజన బందు
- అధికారంలోకి రాగానే గిరిజన బంధు పథకం అమలు
- పెద్ది ప్రచార సభలో మంత్రి సత్యవతి

16లో..

## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గిరిజన తండాల.. అభివృద్ధి

*చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త*

మూడో సారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆదివాసీ, లంబాడీలకు గిరిజన బందు పథకం అమలు చేసితీరుతామని రాష్ట్రష మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి మండలంలో ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. పుల్లయ్య బోడు తండాలో కొనసాగుతున్న ప్రచార సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాల కంటే భిన్నంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు. ముఖ్యంగా గిరిజన తండాలు, ఆవాస ప్రాంతాలకు ఎంతో మహర్దశ వచ్చిందన్నారు. తండాలను గ్రామ పంచాయ తీలుగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అన్నారు. అంతేగాక త్రాగునీరు, సాగునీరుతో పాటు తండాల్లో సీసీ రోడ్లు వేయించామన్నారు. అంతేగాక ఇచ్చిన మాటకు కట్టు బడి హామీలన్ని అమలు



- తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ మాత్రమే...
- కాంగ్రెసోళ్లు అభివృద్ధికి రాలే.. ఓట్లకోసమే.. మరోసారి మోసపోవద్దు...
- గత కాంగ్రెస్ కష్టాలు చవిచూడద్దు..
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## 60 ఏండ్ల.... కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి... శూన్యం


వివరాలు 2 లో..

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుపోతుంది బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అని.. పేద, బడుగు, బలహీణ వర్గాలను అభివృద్ధి పథంవైపు ముందుకు తీసుకెళుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని పాలకుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, గ్రామీణ మంచినీటి, గ్రామాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మరోసారి కాంగ్రెసోళ్ల మాటలను నమ్మి మోసపోయే ప్రసక్తి లేదని 60 ఏండ్ల కాంగ్రెసోళ్ల కష్టాలు ప్రతి ఒక్కరికి తెలుసని అన్నదాతల ఆకలిచావులను మళ్లీ పునరావృతం కనివ్వమన్నారు. ఉమ్మడి ఆంధ్ర పాలనలో తెలంగాణపై ఏ ఒక్క కేంద్ర నాయకుడికి లేని ప్రేమ ఇప్పుడు తెగ పుట్టుకు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగ నియమాకాల్లో మన ప్రాంతాన్ని వినాశనం చేసిన కాంగ్రెస్

## భయం గుప్పిట్లో అన్నదాత

2 లో..



- వాతావరణ మార్పులతో రైతుల బెంబేలు
- ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- పొంచి ఉన్న వర్షం ఆందోళనలో రైతులు

*పరకాల- ప్రభాతవార్త:*

వాతావరణ మార్పులతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. రెండు రోజులుగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో పాటు వర్షం రావడంతో రైతులు కలవరపడ్డారు. ముందస్తుగా వేసినవారి పంట కోతకు వచ్చింది. కొన్ని గ్రామాల్లో కోతలు కోశారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు పోశారు. కానీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ధాన్యం తడుస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరిపంట చేతికి వచ్చే సమయంలో వడగండ్లు ఈదురు గాలులతో మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మూడేళ్లుగా ఇదే పరిస్థితి. మల్లక్కపేట, నాగారాం, పైడిపల్లి, వెల్లంపల్లి గ్రామాల్లో గత ఏడాది వడగండ్లకు సుమారు 500 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. ఈ ఖరీఫ్‌లోనైనా దిగుబడి తీయాలని, ఆశించిన రైతులకు వాతావరణ మార్పులతో బేంబేలెత్తుతున్నారు. ఇప్పటికే ఎకరాకు రూ.35వేల పెట్టుబడి పెట్టారు.

**ప్రారంభం కాని కేంద్రాలు....**

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదు. మండలంలో 11 గ్రామాలు ఉండగా ఐకేపి పిఏసిఎస్ ఆధ్వర్యంలో 8 సెంటర్లను గత ఏడాది ఏర్పాటు చేశారు. ఈ సారి రెండు లక్షల క్వింటాల దాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన కొనుగోలు కేంద్రాలు

## బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ల... కేటాయింపు

వివరాలు 16 లో..

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ల కేటాయింపు (ర్యాండమైజేషన్) జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా ఆదివారం కేటాయించారు. ఈసందర్భంగా (098) జనగామ నియోజకవర్గానికి 30 సియులు, (099)స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి 25 సియులు, (100)పాలకుర్తి నియోజకవర్గానికి 10బీయులు, 30సీయులు ఎన్నికల

# భయం గుప్పిట్లో అన్నదాత

**మొదటి పేజీ తరువాయి**

**ప్రారంభం కాని కేంద్రాలు....**

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదు. మండలంలో 11 గ్రామాలు ఉండగా ఐకేపి పిఎసిఎస్ ఆధ్వర్యంలో 8 సెంటర్లను గత ఏడాది ఏర్పాటు చేశారు. ఈ సారి రెండు లక్షల క్వింటాల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

**మొదటి పేజీ తరువాయి**

చేసిన కాంగ్రెస్ ఇప్పుడు నీతి మాటలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ కుల వృత్తులను అభివృద్ధి చేయడమే కాకుండా గొర్రెపంపిణీ, చేపపిల్లల విడుదల, రజక, మంగళి వృత్తిదారులకు ఉచిత కరెంటుతో పాటు అనేక రోడ్ల విస్తరణ, విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో ఎన్నో వినూత్నాత్మకమైన మార్పులను చేపట్టిందన్నారు. రైతన్నలకు 24గంటల కరెంటుతో పాటు రెండు పంటలకు సరిపోను ఎస్సారెస్పీ కాల్వల నీళ్లు, రైతుబంధు, రైతుబీమా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. 60 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి కూడ పోయలేదన్నారు. ఒకల్ల రూపాయల పని కూడా చేయలన్నారు. నేను వచ్చాకే మీ కాళ్లకు మట్టి అంటకుండా ప్రతి గ్రామ గ్రామానికి సీసీ రోడ్లు వేయించి కాల్వలు తవ్వించి, చెక్‌డ్యామ్‌లు కట్టించి ఎడారిలాంటి పాలకుర్తిని సస్యశ్యామలం 24గంటల కరెంటుతో ప్రతి ఇంట్లోనూ బరసా పార్టీ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అందించానన్నారు. ఇవే కాకుండా తన సొంత





డబ్బులతో మహిళలకు సాధికారత కల్పించే దిశగా గ్రామ గ్రామాన మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగాలు ఇప్పించానన్నారు. యువకులకు డ్రైవింగ్ లైసెన్సులతో కరోనా కష్టకాలంలో కొన్ని కోట్లు ఖర్చుపెట్టి నా ప్రజలను కాపాడుకున్నానన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మంత్రిని అయ్యాక మన నియోజకవర్గానికి ఎవరు తీసుకురానన్ని నిధులు తీసుకొచ్చి మీకే ఖర్చు పెట్టానన్నారు. ఈ కాంగ్రెస్ వాళ్లు ఏవో డబ్బులు ఇచ్చి మిమ్మల్ని కొనడానికి చూస్తున్నా రన్నారు. తెలంగాణ తీసుకొచ్చిన బారాస ప్రభుత్వాన్ని మనం గెలిపించుకోక పోతే మన కన్నతల్లిని మోసం చేసినట్లే అవుతుందని భావోద్వే గంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రైవేటు టీచర్ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి....**

తొర్రూరు పట్టణంలోని ఎల్‌వైఆర్ గార్డెన్స్‌లో తొర్రూరు పట్టణ ప్రైవేటు స్కూల్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లా డుతూ మీరంతా చదువుకున్న మేదావులని బిఆర్ఎస్ ప్రభుత్వం రాక ముందు బిఆర్ఎస్ వచ్చాక ఉన్న తేడాను గమనించేంత విచక్షణ శక్తి మీకు ఉందన్నారు. కాబట్టి రాభోయే ఎన్నికల్లో మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తొర్రూరు పట్టణానికి చేసిన అభివృద్ధి పనులను గుర్తించాలని చెబుతూ ఇప్పటికే తొర్రూరుకు ఆర్డీవో డివిజన్, మున్సిపాలిటీ, వందపడకల ఆసుపత్రిని తీసుకొ



చ్చామని రాభోయే రోజుల్లో ఇంజనీరింగ్ కాలేజిని కూడా తీసుకొచ్చే ప్రపోజల్ ఉందన్నారు. ప్రైవేటు టీచర్స్ అందరికి రాభోయే రోజుల్లో హెల్త్ కార్డు ఇప్పిస్తానని కరోనా సమయంలో ప్రతి ప్రైవేటు టీచర్లకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదే అని ఇండ్ల విషయంలో కూడా ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఇప్పటికే జాగ ఉండి కట్టుకున్న వాళ్లకు కట్టుకోబోయే వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం కూడా చేస్తామన్నారు. మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సోదరులకు దళితబంధు, బీసీ బంధు ఇస్తానని ఆయన హామి ఇచ్చారు. ఇక మనల్ని ఏమరపర్చడానికి వచ్చే కాంగ్రెస్ అభ్యర్థిని ఏవేవో మాటలు చెప్పి మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని వాళ్లు ఇప్పుడు పరిపాలిస్తున్న



రాష్ట్రాల్లో ఇప్పటికే ప్రజలు మోసపోయామని గుర్తుస్తున్నా రన్నారు. కాబట్టి అలాంటి పరిస్థితి మన దగ్గర రాకుండా చూసుకోవాలన్నారు. వాళ్లను నమ్మి ఓటు వేసి మరో 20 ఏండ్లు వెక్కి వెళ్లకుండా జాగ్రత్త పడాలని ఆయన హెచ్చరించారు.

**మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో భారీ చేరికలు....**

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరారు. పెద్ద వంగర మండలంలోని రాజమాన్‌సింగ్‌తండాకి చెందిన భూక్య వెంకన్న, భూక్య దేవేందర్, గుగులోతు వెంకన్న, గుగులోతు శంకర్ తదితర బిఆర్ఎస్ నాయకులు ఐటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఆదివారం మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో మళ్లీ గులాభి గూటికే చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త*

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడు మ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామా చార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు పాల్గొన్నారు.



## అభ్యర్థుల వ్యయ వివరాల పరిశీలన

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు చేస్తున్న వ్యయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల వ్యయపరిశీలకులు రాహుల్ పంజాబ్రావ్ గావాండే వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులకు సూచించారు. హన్మకొండ జిల్లా పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంల పరకాలలోని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను ఆదివారం ఆయన సందర్శించారు. వరంగల్ పశ్చిమ పరకాల నియోజకవర్గాల్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వ్యవయ వివరాల రికార్డులను ఎన్నికల వ్యవయ పరిశీలకులు రాహుల్‌పంజాబ్రావ్‌గావాండే తనిఖీ చేశారు. వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వ్యయాన్ని ఎప్పటికప్పుడు లెక్కింపు చేయాలన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

*ప్రభాతవార్త- సుబేదారి:*



హన్మకొండ జిల్లా సుబేదారి కలెక్టరేట్ కార్యా లయంలో భారత రాజ్యాంగ దినోత్స వాన్ని ఘన ంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లా డుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదిన ఆమోదం పొందిందన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని ఉద్యో గస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ ప్రజమైన మేము సార్వభౌమా ధికారాన్ని సౌభ్రాత్వాన్ని, సర్వభౌమ సామ్రాజ్యవాద, ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని బావ ప్రకటనను స్వేచ్ఛ సమానత్వాన్ని అందించే విధంగా మా యొక్క బాధ్యతను నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నామని ఉద్యోగులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్లా, డీఆర్వో గణేష్, పరకాల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో లయన్ ్స క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్స వంను ఘనంగా జరుపు కున్నారు. ఈ



సందర్భంగా రాజా ్యంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ్స క్లబ్ అధ ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, మాజీ రీజియన్ చైర్మన్ సుందరి నాగయ్యలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరులకు, కులాలకు, మతాలకతీతంగా రూపొం దించిన గొప్ప మేధావిడా. బిఆర్. అంబేద్కర్ అని తెలిపారు. భారత రాజా ్యంగం లిఖిత రాజ్యాంగం అని ఇది భారత పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం కలి ్పంచిన గొప్ప వ్యక్తి బిఆర్. అంబేద్కర్‌అని కొనియాడారు. భారత రాజా ్యంగంపై అవగాహన కల్పిస్తూ విద్యా ర్థులందరు మీ తల్లిదండ్రుల యొక్క ఓటును ఖచ్చితంగా వేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటప్పయ్య అధ్యక్షత వహించగా లయన్ ్స క్లబ్ ఛార్టర్డ్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, జోన్ చైర్మన్ యడవెల్లి సత్యనారాయ ణరెడ్డి, మాజీ క్లబ్ అధ్య క్షులు సుంకర క్రాంతికుమార్, క్లబ్ సభ్యులు జి.రంగారెడ్డి, విశ్వనాథ్, రవీందర్‌రెడ్డి, ఎస్.కె. యూసఫ్, ఉపాధ్యా యులు ఎ.అయోధ్య, పి.భరత్‌కుమార్, వి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కల్‌చెడలో టిఆర్ఎస్.. కాంగ్రెస్ శ్రేణుల బాహాబాహి

**-పెద్దిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణుల యత్నం -కాంగ్రెస్ దౌర్జన్యం చేస్తుందంటూ బిఆర్ఎస్ శ్రేణుల మండిపాటు -గ్రామంలో కేంద్ర బలగాల ప్రహార**





**చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త**

ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు బాహాబాహికి దిగిన సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో ఆదివారం రాత్రి నెలకొంది. నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సాయంత్రం ఎన్నికల ప్రచారం గ్రామంలో నిర్వహించనున్నారు. ఇందుకు ఆ పార్టీ శ్రేణులు సమయత్తమై ప్రచార ఏర్పట్లాలో నిమగ్నమయ్యారు.

**-అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణుల యత్నం..**

కాగా విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే పెద్ది ప్రచారాన్ని అడ్డుకునేందుకు సిద్దమయ్యారు. ఇందుకు పోటీగా ఆ పార్టీ శ్రేణుల తమ ప్రచార రథాలను తిప్పారు. గ్రామానికి రాకుండా, అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే ఎలా ప్రచారం చేస్తారని కాంగ్రెస్ శ్రేణులు నిలదీసేందుకు సిద్దమయ్యారు. బొడ్రాయి వేడుకల సందర్భంగా పైసా సాయం చేయని ఎమ్మెల్యే ఎలా కొబ్బరికాయ కొడుతారంటూ వారు అక్కడే ఉండిపోయారు.

**-ఇరుపార్టీ శ్రేణుల బాహాబాహీ..**

కాగా ప్రచారం నిమిత్తం ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది గ్రామానికి చేరుకున్నారు. తమ యొక్క కార్యకర్తలు, అభిమానులతో బొడ్రాయి వద్దకు వెళుతుండగా అక్కడే ఉన్న కాంగ్రెస్ శ్రేణులు యత్నించారు. ఇందుకు ప్రతిగా బిఆర్ఎస్ శ్రేణులు ప్రతిఘటించారు. దీంతో కొంత సేపు ఇరుపార్టీలు గొడవకు దిగడంతో కొంత సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కార్యకర్తలు అండగా నిలువడంతో ఎమ్మెల్యే పెద్ది బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి వెనుదిరిగారు.

**-కాంగ్రెస్ దౌర్జన్యం చేస్తుందంటూ టిఆర్ఎస్ శ్రేణుల మండిపాటు..**

కాంగ్రెస్ శ్రేణులపై టిఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు. అభివృద్ధిని పట్టించుకోక ఎమ్మెల్యే ప్రచారాన్ని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. బొడ్రాయి ఏ ఒక్కరికి కాదని ప్రజలందరిది అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వమే గ్రామానికి రోడ్డు మంజూరి చేయించిందన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు పేర్కొన్నారు.

**-పోలీసుల రంగప్రవేశం..**

అప్పటికే గొడవ జరుగుతుందనే ముందస్తు అనుమానంతో ఎస్ఐ మహేందర్ గ్రామానికి చేరుకొని శాంతి భద్రతలను పర్యవేక్షించారు. అదే క్రమంలో నెక్కొండ సిఐ హతీరామ్, ఎస్ఐ, సిబ్బందితో అక్కడికి చేరుకొని పటిష్ట బందోబస్తు నిర్వహించారు. గొడవకు దిగిన వారందరిని చెదరగొట్టారు. అనంతరం సిఐ ఆదేశాలతో కేంద్ర బలగాలు గ్రామంలోకి ప్రవేశించాయి. గ్రామంలో రాత్రంతా బలగాలు ప్రహారకాస్తున్నాయి. ప్రశాంత వాతావరణంలో జరగాల్సిన ఎన్నికలు ఇలా ఉద్రిక్త వాతావరణంలో జరగడంతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**మహబూబాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త**



మహబూబాబాద్-గుండ్రాతిమడుగు రైల్వే ట్రాక్‌పై రైలు ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. రైల్వే జీఆర్‌పి ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం కురవి మండలం చంద్రుతండాకు చెందిన భూక్య సిద్దు(19) తన స్నేహితులు విష్ణువర్ధన్‌తో కలసి మహబూబాబాద్‌కు బైక్‌పై వచ్చి రైల్వేట్రాక 437/25-27 లైన్ పై నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో వెనుకనుండి భగత్‌కికోటి ఎక్స్‌ప్రెస్ వెనుకనుండి తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా మృతుని తండ్రి పిర్యాదు మేరకు అతని స్నేహితులు విష్ణువర్ధన్, గుగులోతు శివ గ్రామం చంద్యాతండాకు చెందిన ీవారిపై అనుమానం ఉందని పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామ చేసి కేసును మహబూబాబాద్ పోలీస్‌లకు బదిలీ చేశామని పెర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణి



**చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనీలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బాదిత కుటుంబానికి చేయూత నందించారు. కాలనీకి చెందిన బాకి రాములు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సదయ్య ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. వీరి వెంట శ్రావణ్‌కుమార్, వెంకన్న, అల్లిబాబు, సాంబయ్య, సౌరబ్, సాంబరాజు, నర్సయ్య, బాలకృష్ణ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని మహబూబ్‌నగర్ మైలారం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ఎంపి డాక్టర్ శ్రీనివాస్, దొమ్మటి శ్రీనివాస్‌లు ఆదివారం పాలకుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గులాభి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు



**నెక్కొండ, నవంబర్ 26, ప్రభాతవార్త**

నెక్కొండ పిఎస్ పరిధిలోని నెక్కొండ, అలంకానిపేట, తోపనపల్లి, వెంకటాపురం గ్రామాలలో బిఎస్ఎఫ్ సిబ్బందితో సిఐ హథీరాం, నెక్కొండ ఎస్ఐ జానీపాషా నెక్కొండ, పోలీస్‌సిబ్బందితో కలిసి రాభోయే జనరల్ ఎలక్షన్స్ దృష్టా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కవాత్ కార్యక్రమం నిర్వహించారు.

## బిజెపికి గటిక రాజీనామా



**నెక్కొండ, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ తన అనుచరులతో ఆదివారం బిజెపి పార్టీకి రాజీనామా చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో బలమైన బీసీ నేతగా పేరున్న అజయ్ రాజీనామా చేయడంతో రాజకీయ వర్గాలో కలకలం రేపుతుంది. ఆయనతో పాటు రాజీనామా చేసిన వారిలో వడ్డె సురేష్, అనుముల దర్మారెడ్డి, వీరస్వామి, సొల్లేటి రవి, సంజీవ, సారయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ కళాశాల విద్యార్థిని

**చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి కోకో పోటీలకు మండలంలోని అమీనాబాద్ మాడల్ కళాశాల విద్యార్థిని ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బానోతు సీత మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో జరిగిన అండర్ 19 జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుకుందన్నారు. జిల్లా స్థాయిలో సత్తాచాటి బహుమతి అందుకుందన్నారు. ఈ మేరకు కోచ్ తోట రాంబాబు విద్యార్థిని అభినందించారు. కాగా త్వరలో విద్యార్థిని అండర్ 19 రాష్ట్ర స్థాం పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు గుగులోతు శంకర్, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, సంతోష్‌కుమార్, శృతి తదితరులు అభినందించారు.

కాటారం వార్త

# పుట్ట మధు గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్



మహాముత్తారం, నవంబర్ 26, ప్రభాతవార్త

పుట్ట మధు గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్ అన్నారు. ములుగుపల్లిలో గ్రామ ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. రానునన 4రోజులు ముఖ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, ఉపసర్పంచ్ దయ్యాల మీనా-బాపు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేముల బాలకృష్ణ, పిఏసిఎస్ డైరెక్టర్ కంపే రాజయ్య, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు పేరాల జగపతిరావు, సీనియర్ నాయకులు బొంపల్లి వెంగళరావు, వార్డు సభ్యులు కొర్రెళ్ల సమ్మయ్య, గర్రపల్లి శ్రీనివాస్, గ్రామ కో-ఆప్షన్ సభ్యుడు పేరాల త్రిలోచన్ రావు. కంపే మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ పెండ్యాల సత్యనారాయణ, పెండ్యాల బాలకృష్ణ, తెల్ల నారాయణ, అల్లి రమేష్, తంబడి దేవేందర్, వడ్ల మల్లయ్య, ముత్యాల మొగిలి, పురుషోత్తం రాజయ్య, కట్ల కిష్టయ్య, చిర్ర సారయ్య, కొర్రల్ల మల్లయ్య, నీల చేరాలు, అన్న మల్లయ్య, ఆరె శేఖర్, చింతల మల్లేష్, నిన్నాపురం శంకర్, కడిగిర దేవేందర్, ఆకుదారి రాజమల్లు, పురుషోత్తం రమేష్ తదతరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెడ్ మాస్టర్ హనుమంతరావు మృతి



హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ వంగవీటి హనుమంతరావు (79) ఆకస్మికంగా ఆదివారం మృతి చెందారు. హనుమంతరావు హుజూర్‌నగర్ ఆర్యవైశ్య సంఘానికి అనుబంధంగా ఉన్న ఆవోపా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ప్రతి సంవత్సరం పేద ఆర్యవైశ్య విద్యార్థులకు, మహిళలకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించడంలో ఆయన ఎప్పుడు ముందున్నారు. హనుమంతరావు మృతిపట్ల పట్టణఆర్యవైశ్య సంఘం, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లసంఘం వారు సంతాపం వ్యక్తం చేశారు.

## సిపిఐ మండల కన్వీనర్‌గా కందుల




హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ సిపిఐ పార్టీ మండల కన్వీనర్‌గా కందుల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారంహుజూర్‌నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలం లోని అమరవరం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు సిపిఐ సహాయ కార్యదర్శిగాఉంటూ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి మండల కన్వీనర్‌గా ఎన్ను కున్నట్లు తెలిపారు. సిపిఐ పార్టీ క్రమశిక్షణకు, విలువలకు కట్టుబడి ఉంటుందన్నారు. వ్యక్తులకు ప్రాధాన్యత ఉండదని, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడటమే ముఖ్య మని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శిగుండు వెంకటేశ్వర్లు, గుజ్జుల శంభిరెడ్డి, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవిత్రోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం మూడవరోజు పవిత్రోత్స వాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నిత్యారాధన, చతుస్థానార్చన, మూలమంత్రహోమం, నిత్యపూర్ణాహుతి, మూల మూర్తులకు పంచవింశతి కలశస్థాపన, తిరుమంజనం చతుసా ర్చన, నిత్యహోమం, తీర్థప్రసాదగోష్టిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎంపి లక్ష్మణరావు, చైర్మన్ గండు సైదులు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, స్థానాచార్యులు ముడుంబై శ్రీనివాసాచార్యులు, పవన్‌కుమారాచార్యులు, లక్ష్మినర్సింహచార్యులు, వినోద్‌కుమారాచార్యులు, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అంటే స్కీంలు

సూర్యాపేట నవంబర్ 26 ప్రభాతవార్త;

కాంగ్రెస్ అంటే స్కాంలుకాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే. దామోదర్ రెడ్డి పాలనలో మూడు కొట్లాటలు ఆరుకేసులు60 ఏళ్ల లో జరుగని అభివృద్ధిని పదేళ్లలోనే చేశామూసీ మురికి నీరు, కరెంటు కోతలు ఆకలి దారిద్ర్యాలను లను పారద్రోలింది. కారు గుర్తేఆఖరి సారి అంటూ కొంగ జపం చేస్తున్న వారికి ఓటేస్తే నాశనమే. మనం వేసే ఓటు మనకి ఏం తెస్తదో ఆలోచించి వేయాలి వారి పాలనలో బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా?అరగంటసేపు మాట్లాడలేని నిలబడలేని నాయకులతో అయ్యేదేం లేదుసొంతలాభం చూసుకున్న కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మేలు చేయలేదు. బీఆర్ఎస్‌తోనే పేదలకు భరోసా డ్రైపోర్ట్ , ఇండస్ట్రియల్ పార్కుతో 20వేల మంది యువతీ యువకులకు ఉపాధిమీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించండి. సూర్యాపేట బీఆర్ఎస్ అంటే స్కీంలు. కాంగ్రెస్ అంటే స్కాంలు అని మంత్రి, బిఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తమ గ్రామంలోకి వచ్చిన అభివృద్ధి ప్రదాత ను పూలవర్షంలో ముంచెత్తారు. ఈ సందర్భంగా వచ్చిన వేలాదిమంది ప్రజలతో మాట్లాడిన మంత్రి కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే అన్నారు. దామోదర్ రెడ్డి పాలనలో మూడు కొట్లాటలు ఆరుకేసులు తప్పా. గ్రామాలు, పట్టణం లో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఆఖరి సారి అంటూ కొంగ జపం చేస్తున్న వారికి ఓటేస్తే భవిష్యత్తు నాశనమే అన్నారు. జగదీష్ రెడ్డి ఏమీ చెయలేదు అంటున్న దామోదర్ రెడ్డి వారి పాలనలో మా బిఆర్ఎస్ పాలనలో సూర్యాపేట జరిగిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అరగంటసేపు మాట్లాడలేని ,నిలబడలేని నాయకులతో అయ్యేదేం లేదన్నారు. మనం వేసే ఓటు మనకి ఏం తెస్తదో ఆలోచించి వేయాలి అని పేర్కొన్నారు. పదవులు, సొంతలాభం చూసుకునే కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మేలు చేయలేరని అన్నారు. సూర్యాపేట లో 60 ఏళ్ల లో జరుగని అభివృద్ధి ని పదేళ్ల కాలం లోనే మీ కళ్ళ ముందు సాక్షాత్కారించానని అన్నారు. సూర్యాపేట ప్రజలను దశాబ్దాలు గా వేధించిన మూసీ మురికి నీరు, కరెంటు కోతలు, ఆకలి దారిద్ర్యాలను లను పారద్రోలింది కారు గుర్తే అన్నారు. కరువు కాటకాలతో బీడు భూములు గా మారిన నియోజకవర్గ భూములకు గోదావరి జలాలను తీసుకువస్తానని చెప్పి, జాలు పట్టేలా నీళ్లు తెచ్చామని అన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చిందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తు న నిధులు మంజూరు చేయడంతో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందన్నారు.

## పెగడపల్లిలో గడపగడపకు కాంగ్రెస్ విస్తృత ప్రచారం



మహాముత్తారం, నవంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని పెగడపల్లిలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. అదేవిధంగా బోర్లగూడెంలో ఈవీఎంపై కాంగ్రెస్ సెక్రటరీ తూటి భాస్కర్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ జాటోత్ వంశీరాజ్, మహాముత్తారం మండల ఉపాధ్యక్షుడు రాజు నాయక్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షురాలు వావిల్ల విజయలక్ష్మీ, ప్రేమ్‌నగర్ సర్పంచ్ రమ్య బాయి, సీనియర్ నాయకులు కేతేర్ల పోచన్న లిచ్చఎరామ్, పోరిక మోతిలాల్, వావిళ్ల మధూకర్, వార్డు మెంబర్ వావిళ్ల ఓదేలు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవు

-మహాముత్తారం (అడవిముత్తారం)

ఎస్ఐ సుధాకర్ దాసరి -గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



మహాముత్తారం, నవంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని యామన్‌పల్లి, మాదారం, సింగారం, స్థంభంపల్లి(పికె), రేగులగూడెం, బోర్లగూడెం గ్రామాలలో సిఆర్‌పిఎఫ్, సివిల్ సిబ్బందితో కలిసి పోలీసులు ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ సుధాకర్ దాసరి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎవ్వరూ కూడా ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్ దాసరితో పాటు సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

# ఓటు వేయండిలా..

- డమ్మీ ఈవీఎంలపై అవగాహన
- పల్లెల్లో కార్యకర్తలు, నాయకులు గడప గడపకు ప్రచారం



పరకాల- ప్రభాతవార్త:
అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపిస్తుం డటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమయ్యారు. పరకాల నియోజకవర్గంలో ప్రధాన పార్టీల మధ్యే పోటీ నెలకొంది. ఎన్నికల్లో ప్రతి ఓటు ముఖ్యమే కావడంతో డమ్మీ ఈవీ ఎంలో అభ్యర్థుల గుర్తు ఏ నెంబర్‌లో ఉంటుంది. ఎలా నొక్కాలనే విషయాలపై పార్టీల కార్యకర్తలు నాయకులు, పల్లెల్లో వృద్ధులు, నిరక్షరాస్యులకు అవగాహన కల్పిస్తున్నారు.

-మీటా నొక్కండిలా...

2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో సైతం ఈవీఎంలను వినియోగించారు. కొందరికి వాటిపై అవగాహన లేక ఒకరికి వేయాల్సిన ఓటు మరొకరికి వేస్తే అభ్యర్థుల భవిష్యత్తు తారుమారయ్యే అవకాశం ఉంటుంది. అంతేగాక మీటా నొక్కకున్నా ఓటు కోల్పోయే ప్రమాదం ఉంది. దీంతో అభ్యర్థుల అనుచరులు, నాయకులు, కార్యకర్తలు డమ్మీ ఈవీఎంలను పట్టుకొని గడప గడపకు ప్రచారం నిర్వహిస్తు న్నారు. ఆయా పార్టీల అభ్యర్థుల నెంబర్లను చూపిస్తూ మీటా నొక్కే విధానాన్ని అవగాహన కల్పిస్తున్నారు.

-ప్రతి ఓటు కీలకమే...

నియోజకవర్గంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రచారంలో దూసుకెళుతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీల నాయకులు ప్రచారం సాగిస్తున్నప్పటికీ వారి ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో అభ్యర్థుల గెలుపు కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఈవీఎంలతో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. భారీ మెజార్టీ సాధించాలనే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా నేతృత్వంలో గులాబీ దండు కదిలింది. అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకుంటున్నారు.

-ఈవీఎంలపై అవగాహన..

ఎన్నికల సంఘం ఆదేశాలతో నియోజకవర్గం లో అధికారులు ఇప్పటికే డమ్మీ ఈవీఎంలు వీవీప్యాట్లపై అవగాహన కల్పించారు. ఓటు వినియోగంపై ప్రధాన రహదారుల్లో వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎన్నికల గడువు దగ్గర పడుతుండటంతో పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ నిరక్షరాస్యులు, వృద్ధులకు అవగాహన కల్పిస్తున్నారు. డమ్మీ ఈవీఎంలో ఆయా పార్టీల నాయకులు చేపట్టిన ప్రచారం అందరికి ఆకర్షిస్తున్నాయి. గురువారం జరిగే ఎన్నికల్లో ఈవీఎం ద్వారా అభ్యర్థుల భవిష్యత్తు బయటపడనుంది.




## డిసెంబరు 6నుంచి ఎంసీఏ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :
కేయూ పరిధిలోని ఎంసీఏ సెమిస్టర్ పరీక్షలు డిసెంబరు 6నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. మొదటి సెమిస్టర్ పరీక్షలు డిసెంబరు 6, 11, 14, 18, 21తేదీల్లో, రెండవ సెమిస్టర్ పరీక్షలు 6, 11, 14, 18తేదీలలో, మూడవ సెమిస్టర్ పరీక్షలు 7, 12, 15, 19, 22తేదీలలో, నాల్గవ సెమిస్టరన పరీక్షలు 7, 12, 15, 19, 23తేదీలలో, ఐదవ సెమిస్టర్ పరీక్షలు 8, 13, 16, 20, 23తేదీలలోజరుగుతాయని, మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

# పోలింగ్ చీటిపైనే అన్ని..

-చీటీల వెనక కేంద్రం పట్టం.
మార్గం వివరాలు



పరకాల- ప్రభాతవార్త
ఎన్నికల్లో ఎప్పుడు లేని విధంగా ఎన్నికల కమీషన్ ఓట్ల శాతం పెంచేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ చీటీలను బీఎల్‌వోల ద్వారా పంచిపెట్టింది. ఓటర్లకు ఓటు వేయడానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పోలింగ్ చీటిపైన ఓటరు ఫోటో పోలింగ్ కేంద్రం, మ్యాప్, బీఎల్‌వో పేరు, ఫోన్‌నెంబర్, కేంద్రం సమస్త వివరాలను ముద్రించింది. దీంతో గత ఎన్నికల్లో ఓటరు ఓటు వేయాలన్నా కేంద్రం ఎక్కడ ఉంది. ఓటు వేయడానికి వెళ్లాలన్నా ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఓటరు ఫోటోతో కూడిన పోలింగ్ చేటీలను పంపిణీ చేస్తూ వాటి వెనుకాలే కేంద్రం మ్యాప్ వివరాలను పొందుపరిచారు. దీంతో పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది. ఈ విధానం అసెంబ్లీ ఎన్నికల్లోనూ అమలు చేస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం 239 పోలింగ్ కేంద్రాలు చేశారు. 2,17,054 మంది ఓటర్లు ఉన్నారు.

ఓటర్లు వచ్చేలా చర్యలు....

మీ గుర్తింపును నిరూపించుకోవడానికి ఓటరు చీటి మాత్రమే సరిపాదు. మీ గుర్తుంపును బలపర్చుకోవాడానికి మీ ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డు లేదా, భారత ఎన్నికల కమీషన్ పేర్కొంది. 11డాక్యుమెంట్లలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా మీ వెంట తీసుకురావాలి. పోలింగ్ ముగిసే సమయానికి క్యూ వరుసలో ఉన్న ఓటర్లందరికి టోకెన్ జారీ చేసి తమ ఓటు వేయడానికి అనుమతిస్తారు. మహిళలకు ప్రత్యేక క్యూ ఉంటుంది. వయో వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తారు. అందులు, శారీరక వైకల్యంకలిగిన ఓటరు ఓటు వేయడం కోసం కంపార్ట్‌మెంట్ వద్దకు తీసుకెళ్లేందుకు ఒక వయోజనుడిని సహాయకుడిగా అనుమతించవచ్చు. మొబైల్‌ఫోన్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్‌లోకి అనుమతించారు. ఒక నిర్ణీత అభ్యర్థి కోసం ఓటు వేయడానికి డబ్బు లేదా ఏదైనా ఇతర విధాలైన ప్రతిఫలాన్ని ఇవ్వచూపడం లేదా అంగీకరించడం చట్ట ప్రకారం అవినీతి చేష్టక్రిందకు వస్తుంది. ఏ ఒక్క ఓటరును వదిలివేయరాదు. ప్రతి ఓటు లెక్కించబడుతుంది.

ఓటరు చెంతలోనే పోలింగ్ చీటీలు....

మండలాల వారిగా ఏర్పాటు చేసిన బీఎల్‌వోలు పోలింగ్ చీటీలను వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్ల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తున్నారు. అలా పంపిణీ చేసిన అనంతరం బీఎల్‌వోలు ఓటర్లకు పోల్‌చీటీలు ముట్టినట్లు సదరు ఓటరు ద్వారా సంతకాలు తీసుకుంటున్నారు. ఇలా పోలింగ్ చీటీలు ఇవ్వడానికి బీఎల్‌వోలు వెళ్లినప్పుడు ఇంట్లో ఓటర్లు లేకున్నా దిగులు పడకుండా ఓటింగ్ సమయంలో కేంద్రాల వద్ద ఉన్న బీఎల్‌వోల వద్ద నుంచి తమ పోలింగ్ చీటీలను సేకరించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చనే వెసులుబాలు కల్పించారు.

## డిసెంబరు 8నుంచి బీటెక్ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :
కేయూ పరిధిలోని బీటెక్ సెమిస్టర్ పరీక్షలు డిసెంబరు 8నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. బీటెక్ 5వ సెమిస్టర్ పరీక్షలు డిసెంబరు 8, 12, 14, 16, 19, 21, 23తేదీలో, ఏడవ సెమిస్టర్ పరీక్షలు 11, 13, 15, 18, 20, 22వ తేదీలలో జరుగుతాయని మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



రాయపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త
మండలంలోని ఊకల్ గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వద్దెపల్లి యాకయ్య ఆదివారం అనారోగ్యంతో మమరణించగా కుటుంబ సభ్యులను మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పూస మదు, మాజీ ఎంపిపి నాగపూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు





ఏటూర్‌నాగారం, నవంబర్ 26, ప్రభాతవార్త:
ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో నేడు జరిగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు రోడ్ షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు (లక్ష్మణ్‌బాబు) పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండలపార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ పర్యటన సందర్భంగా 4 మండలాలైన ఏటూర్‌నాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం, మండలాల్లోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కేటీఆర్ రోడ్డు షోను విజవంతం చేయాలని కోరారు. ఇటీవలే ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్త లకు, ప్రజలకు, అభిమానులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కేటీఆర్ ల్యాండ్ అయ్యే హెలిప్యాడ్ గ్రౌండ్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, సర్దార్ పాషా,రాంనర్సయ్య, కూనూరు మహేష్‌గౌడ్, ఎండి. ఖాజా పాషా, వలీబాబా, తాడూరి రఘు, గండేపల్లి నర్స య్య, ఎంపిటీసీ కుమ్మరి స్వప్న చంద్ర బాబు, కోట నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



రాయపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త
మండల కేంద్రం లోని అంబేద్కర్, బాబుజగ్జీవన్ రావ్ విగ్రహాల కమిటీల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సబ్ ఇన్స్పెక్టర్ దేశిని విజయ్‌కుమార్, దళిత రత్న అయిత మల్లేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాచర్ల పరమేశ్వర్‌తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు ఐత కుమారస్వామి, ఐత సాంబయ్య, అయిత యాకయ్య, బల్లెం యాదగిరి, ఐత లక్ష్మణ్, దాసరి శ్రీనివాస్, సోడపు శ్రీనివాస్, చెడుపాక నాగేష్, అయిత కర్ణాకర్, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# పట్టణంలో పెద్ది రోడ్డుషో



నర్సంపేట, నవంబర్ 26, ప్రభాతవార్త
ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ రోడ్డు సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపుల వ్యాపారస్తులను కారు గుర్తుకు ఓటు వేయాలని అడిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ప్రజలు ఇచ్చిన ఒక అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నియోజకవర్గ అభివృద్ధితో పాటు పట్టణాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపారన్నారు. పట్టణంలో డీవైడర్, సెంట్రల్ లైటింగ్‌తో పాటు పట్టణ సుందరీకరణకు జంక్షన్‌ల అభివృద్ధి చేశాడన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికి నల్లా కనెక్షన్, విద్యుద్ధీకరణ చేపట్టానన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇప్పించామన్నారు. రూపాయలు ఐదు కోట్లతో ఆడిటోరియం, మాడల్ మార్కెట్, సైడు కాల్వల నిర్మాణం, స్టేడియం అభివృద్ధి ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నామన్నారు. పట్టణంలో మెడికల్ కళాశాల ఏర్పాటు జిల్లా ఆసుపత్రి నిర్మాణం, బస్తీదావఖాన, డయ్నాగిక్ సెంటర్, టిహబ్‌ఏర్పాటుతో పాటు కరోనా కష్టకాలంలో ప్రజల వెంట ఉండి ఎన్నో సదుపాయాలు కల్పించానన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మిగిలిపోయిన పనులన్నింటిని పూర్తి చేస్తానన్నారు. ప్రతిపక్ష నాయకుల ఆరోపణలు పక్కనపెట్టి అభివృద్ధి ఎవరు చేసారనే విషయాన్ని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, నాయకులు గోనె యువరాజు, నల్ల మనోహం రెడ్డి, దార్ల రమాదేవి, క్లస్టర్ ఇంచార్జిలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో జోరుగా ప్రచారం

**-గెలుపుపై ఎవరి ధీమా వారిదే**



నర్సంపేట, నవంబర్ 26, ప్రభాతవార్త
రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచారం జోరుగా కొనసాగుతూనే ఉంది. గత 15 రోజుల నుంచి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిఆర్ఎస్‌లతో పాటు బిజెపి, బిఎస్‌పి, ఇండిపెండెంట్ అభ్యర్థుల ప్రచార రథాల పోరు కొనసాగుతూనే ఉంది. గత వారం రోజుల నుండి ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. 2018లో జరిగిన ఎన్నికల్లో ప్రధాన పోటీదారులైన దొంతి మాధవరెడ్డి పెద్ది సుదర్శన్‌రెడ్డిల మధ్య ఉండగా ఈ సారి బిజెపి బిఎస్‌పి అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు భరిలో నిలిచారు. గెలుపు ధీమాపై ఎవరికి వారే అంచనా వేసుకొని పోటాపోటిగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధాన పోటీ కాంగ్రెస్.. బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య నెలకొని ఉండగా బిజెపి, బిఎస్‌పి అభ్యర్థులు సైతం తమ ఓటు బ్యాంకును నిరూపించుకోవడం కోసం విస్తృతంగా ప్రచారం చేపడుతుందన్నారు. నియోజకవర్గంలో రెండు లక్షల 31వేల ఓటర్లు ఉండగా వీటన్నింటిని ఈ అభ్యర్థులు పంచుకోవాల్సి ఉంటుంది. గత ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిపై బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి 16500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సారి కూడా పోటీ వీరి ఇరువురి మధ్యనే ఉంటుందనే భావన పలువురిలో ఉంది. పోటాపోటిగా గ్రామాలు విస్తృతంగా తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి మనల్ని గెలిపిస్తుందని రూపాయలు వందల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మరొక అవకాశం ఇస్తే సంపూర్ణ అభివృద్ధి చేస్తానని ఈ సారి కూడా ప్రజలు తనకే పట్టం కడుతామనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కాంగ్రెస్ మ్యానిఫేస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు తనను గెలిపిస్తాయని పదేళ్లకాలంలో కేసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధే కనిపిస్తుందని రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుందని ప్రజలు మార్పు కోరుకుంటున్న తరుణంలో గెలుపు మాదే అన్న ధీమాతో ముందుకు పోతున్నారు. ఇక బిజెపి అభ్యర్థి కంబంపాటి పుల్లారావు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతోనే గ్రామాల్లో అభివృద్ధి చెందుతున్నాయని సుస్థిర పాలన అందించాలంటే బిజెపితోనే సాధ్యమంటూ ఒక్కసారి ప్రజలు బిజెపికి అవకాశం ఇవ్వాలంటూ కోరుతున్నారు. ఇక బిఎస్‌పి అభ్యర్థి గుండాల మధన్‌కుమార్, బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా ప్రజలు ముందుకు సాగాలని నియోజకవర్గంలోని బీసీలందరు ఏకమై తనను గెలిపించాలని కోరుతున్నారు. మరో రెండు రోజుల్లో ప్రచారం ముగియనున్నందున అభ్యర్థులు ఎవరికి వారే ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. ప్రధాన పార్టీలైన దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ అగ్రనేత అయిన రాహుల్‌గాంధీని తీసుకొచ్చి రోడ్డుషో నిర్వహించగా బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసిఆర్‌తో పాటు హరీష్‌రావులతో ప్రచారం నిర్వహించుకున్నారు. ఏదేమైనప్పటికి దొంతి, పెద్దిల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఓటు హక్కును ప్రశాంతంగా సద్వినియోగ పరుచుకోవాలి



నల్లబెల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త
18 సంవత్సరాలు పైబడిన ప్రతి వ్యక్తి తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని గ్రామీణ సిఐ కిషన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వరంగల్ సీపీ ఎన్నికల సంఘం ఆదేశానుసారము ఆదివారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కిషన్ మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ ఓటింగ్ శాతం నమోదయ్యే విధంగా సహకరించాలని ఆయన కోరారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఎప్పటికప్పుడు పోలీసులు అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని దీనికి ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో ఎవరైనా ప్రశాంత వాతావరణంలో విఘాతం కలిగిస్తే ఎంతటి వారిపై అయినా కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ పోలీసు కవాతులో స్థానిక ఎస్ఐ వైనాల నగేష్, సిఆర్‌పిఎస్, బిఎస్ఎఫ్ సిబ్బంది స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యురాలికి అండగా ఉంటాం



చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త
ఆదుకునే వారు లేక నిలువ నీడ కరువైన అభాగ్యురాలికి తాము అండగా ఉంటామంటూ మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు ముందుకు వచ్చారు. గ్రామానికి చెందిన అనుమాండ్ల శోభ అనే మహిళకు నా అనే వారు లేక కడు పేదరికంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమొట్లాడుతుంది. తన గోడును పత్రికల ద్వారా విన్నవించుకుంది. ఇందుకు స్పందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అదె వెంకటేశ్వర్లు, ఉసర్పంచ్ కాసాని రమేష్‌లు, ఆదివారం మహిళ వద్దకు చేరుకున్నారు. ఆమె పడుతున్న ఇబ్బందులు ఆరోగ్య సమస్యలు ఆర్థిక ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా జీవన గమ్యం కడు దయనీయంగా ఉండటం విచారకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇంటి స్థలంతో పాటు ఇంటిని నిర్మించి పెన్షన్‌తో పాటు రేషన్‌కార్డు అందిస్తామన్నారు. అంతేగాక ఆమె మరణించేంత వరకు తమ పార్టీ అండగా ఉంటుందని ఆమెకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల మల్లారెడ్డి, గుల్లపల్లి వెంకన్న, ఎండిహైదర్, ఎండి.బాషుమియా, గ్రామ యువజన సమాఖ్య నాయకుడు, యువజన సమాఖ్య నాయకుడు పరికి మధూకర్, గొల్లపల్లి అజయ్ అదితరులు ఉన్నారు.

## పెద్ది గెలుపును కోరుతూ బిఆర్ఎస్ శేణుల బైక్‌ర్యాలీ



ఖానాపురం, నవంబర్ 26, ప్రభాతవార్త
నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోరుతూ మండల కేంద్రంలో ముస్లిం, మైనార్టీ నాయకులు ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల మైనార్టీ అధ్యక్షులు అజహార్ మాట్లాడుతూ ఖానాపురం మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మసీదులకు, ఖబ్రస్థాన్‌కు అధిక నిధులు, ఇమామ్‌లకు మోజాన్లకు 5000 వేల రూపాయల చొప్పున జీతం, మైనార్టీ, గురుకులాలు మంజూరు చేసి మా సమస్యలను సత్వర పరిష్కారం చూపి అన్ని సమయాల్లో మా సంఘానికి మా కమ్యూనిటీకి అండగా నిలిచిన పెద్ది సుదర్శన్‌రెడ్డికి ముస్లిం మైనార్టీ కుటుంబాలు ఏకమై పూర్తి సంపూర్ణ మద్దతు అందించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కోరుతూ అలాగే రైతు పక్షాన 336 కోట్ల రూపాయల నిధులతో పాకాలపు గోదావరి జనాలు తరలించి ఈ ప్రాంత రైతులకు రోజుగా మార్చిన పెద్ది సుదర్శన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామంలో బైక్ ర్యాలీ విజయవంతంగా ఓటేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మైనుద్దీన్, నాయకులు మహ్మద్ గులాం, ఎస్డీ ఖలీంపాషా, నజీర్, మోహీనుద్దీన్, సాధిక్‌పాషా, యాకుబ్, జకీర్‌ముస్సేన్, మునీర్‌పాషా, కలీల్, యాకుబ్‌పాషా, ఎజాస్‌పాషా, మున్సీర్ పాల్గొన్నారు.

## లక్ష్మిపురంలో ఇంటింటా ప్రచారం

దుగ్గొండి, నవంబర్ 26, ప్రభాతవార్త
మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండవుల సురేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నిరుపేదలకు వరంలాంటిదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మూడోసారి అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి నర్సంపేట పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మామునూరి సుమన్, బొమ్మగాని రవికుమార్ పాల్గొన్నారు. కాగా రాజ్యతండా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మరోసారి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు రవీందర్‌నాయక్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్‌నాయక్, జోగ్య, అజ్మీర రమేష్, తిరుపతి, అజ్మీర ధన్‌సింగ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ బద్ధమైనవే గిరిజన చట్టాలు

### -మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య



**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్ల రంపచోడరం ప్రాంతంలో 1803లో జరిగిన కోయా తిరుగుబాటు వలన 1917 ఏజెన్సీ ప్రాంతం ప్రయోజనాలు, భూ బదలాయింపు చట్టం, గిరిజనుల స్థిరాస్తులైన భూమిని, ప్రాంతాన్ని స్వాధీన చేసుకోవడానికి నిరోధించే లక్ష్యంతో బ్రిటిష్ ప్రభుత్వం 1917 నిజాం ప్రభుత్వం తెలంగాణలో 1347 పస్లీ(క్రీ:శ 1937) 1359 పస్లీ(క్రీ:శ 1949) చట్టాల ద్వారా భూ బదలాయింపు నిషేద చట్టానికి పునాదులు వేశారు. 1936లో గిరిజనులు నివసించే ప్రాంతాలు, వెనుకబడ్డ ప్రాంతాలగా మినహాయింపబడ్డ ప్రాంతాలుగా ప్రకటించారు. 1959 షెడ్యూల్ ప్రాంతాలలో ఓ బదిలీ నిబంధన చేసే వరకు 1917లో చట్టమే ఆంధ్రాలో అమలులో ఉంది. గిరిజనుల హక్కుల రక్షణ కోసం నిజం ప్రభుత్వం 1949 అక్టోబర్ 1న చట్టం తయారు చేయడం జరిగింది. నిజాం ప్రభుత్వం 1945, 1946 గిరిజనుల ప్రయోజనాలను కాపాడుటకై ఒక సాంఘిక సేవా శాఖ నిజం ప్రభుత్వం ఏర్పాటు చేసి గిరిజన ప్రాంతాల చట్టం చేశారు. నిజం ప్రభుత్వమును ఇండియన్ ప్రభుత్వం కలుపుకున్న తర్వాత నిజాం ప్రభువుకి రాజ్ ప్రముఖ్ నిచ్చి(గవర్నర్ పదవి) ఇట్టి గవర్నర్‌తో 1 ఆఫ్ 1959, 1 ఆఫ్ 1970 గిరిజన చట్టాలను భారత రాజ్యాంగం 9వ షెడ్యూల్‌లో చేర్చించారు. గిరిజన చట్టాలను 1 ఆఫ్ 1970ని అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, సవరణ చేయాలని ఎంతో ప్రయత్నం చేశారు. వారి వలన సవర్ణ కాలేదు చేయలేకపోయారు. తరువాత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రులు శాసనసభ(అసెంబ్లీ)లో గిరిజన చట్టాల జోలికి వెళ్ళము అన్నారు. 1961 దేవర్ కమిషన్ గిరిజనుల కొరకు నియమించారు. గిరిజనులకు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చింది. ఈ కమిషన్ ఆ కమిషన్ ముఖ్యం కాదు. 1950లో భారత రాష్ట్రపతి షెడ్యూల్ ఏరియాగా గుర్తించినంక ఏమి ఉంటుందని, భారత రాష్ట్రపతి గెజిట్ జారీ చేసిన తర్వాత 2023 సంవత్సరంలో 29 శాతం ఉన్నారు. అంటే చెల్లుబాటు కాదు. గిరిజనేతరులు 78 శాతం అంటే చెల్లుబాటు కాదు. 1950, 1951, 1931, 1941 సంవత్సరంలో ఎవరు ఎంత శాతం ఉన్నారో తెలుసుకోవాలి 1931, 1941, 1950, 1951 సంవత్సరంలో మంగపేట గిర్దివారి సర్కిల్‌లో ఏఏ కులం ఇక్కడ ఉన్నారు. ఏ ఏ తెగల వారు ఇక్కడ ఉన్నారు. అనేది లెక్క తీయడం వలన గిరిజన చట్టాలు ఉంచుడా లేక తీసివేయడం మాట్లాడడం చేయండి. 1931 సంవత్సరంలో ప్రొఫెసర్ మానవ శాస్త్ర పరిశోధకులు ఆచార్య క్రిస్టఫర్ ప్యూరట్ ఆచార్య హైమండార్స్ పరిశోధనలో ములుగు, నర్సంపేట, పాల్వంచ, పాత తాలూకాలు గిరిజన గ్రామాలు తిరిగి ఎవరు ఉన్నారో రికార్డు చేసినది. రికార్డులు ఉన్నవని, ఆ రికార్డులలో ఏ కులం వారు ఏఏ తెగల వారు గిరిజనులు ఎన్ని కుటుంబములు ఉన్నవి, గిరిజనేతరులు ఎన్ని కుటుంబములు ఉన్నవి. యంమండార్స్ ప్రొఫెసర్ వ్రాసిన రికార్డులు పరిశీలన చేద్దాము. ఈ గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా గిరిజనేతరులు మాట్లాడవద్దు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ మెమో రాక్ నెంబర్ 116/2021/టీఆర్ఐ/ఎల్‌టీఆర్ తేదీ 22.1.2021 ఉత్తర్వులలో ఏముంది తెలుసా నోటిఫైడ్ ట్రైబుల్ ఏరియాలో గిరిజనేతరులు నిషేధించబడినారు. సుప్రీం కోర్టు పి.రామిరేఎఒడ్డి వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో 1988లో గిరిజనేతరులు నిషేధం అంటూ తీర్పు ఇచ్చింది అంటూ మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ శాఖ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య వివరించారు.

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా గ్రామాల్లో పనులు

### -సైడ్ కాలువలో డ్రైనేజీ లేకుండా తొలగించడం -ప్రయాణికులు సేద తీర్చుకునేందుకు మొక్కల పెంపకం -రోడ్ల వెంబడి చెత్తా, చెదారం లేకుండా కూలీలు ఎత్తివేయడం



**మేడారం, ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనులు చేపడుతున్నారు. ప్రయాణికులు ఎల్లప్పుడూ వస్తూ, పోతుంటారు. మండలం అయినందున ప్రతీ రోజు ఏదో ఒక పని చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న పారిశుద్ధ్య పనులు రోడ్లపై చెత్తా చెదారం లేకుండా తట్టల్లో ఎత్తి ట్రాక్టర్‌లలో వేయగా దీనిని కేటాయించిన డంపింగ్ యార్డ్‌లో పడవేస్తున్నారు. రోడ్లన్ని శుభ్రంగా ఉంటున్నాయి. అంతేకాకుండా తాడ్వాయి, ఇంద్రానగరం, నర్సింగాపురం, పై తాడ్వాయిల్లోని వీధి రోడ్లలో పనులు చేపడుతున్నారు. సర్పంచ్ ఇర్ప సునీల్ ఎంతో కృషి చేస్తూ గ్రామాల అభివృద్ధికి చేయూత నిస్తున్నారు. గల్లీ రోడ్లలో సీసీ రోడ్లుగా పనులు చేయించారు. మరికొన్ని వార్డుల్లో సైతం మట్టిరోడ్డు లేకుండా ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. నిధులు రాగానే రోడ్ల నిర్మాణం చేస్తారు. గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్యంగా ఉండడం కోసం సైడ్ డ్రైనేజీలను, మురికి నీళ్ళు లేకుండా తొలగించడం, బ్లీచింగ్ చల్లించడం చేస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా గల పిచ్చిమొక్కలు, మొలవకుండా తొలగిస్తున్నారు. పై తాడ్వాయి, కాటాపూర్ క్రాస్ నుండి అడవిలో వెళ్ళే రోడ్లు మొక్కలను రోడ్లు వెంబడి పెంచారు. ప్రతి రోజు ఆ మొక్కలకు నీళ్ళు పడుతున్నారు. ఈ పనులను పంచాయతీ కార్యదర్శి రేగ రాజశేఖర్ పరిశీలన చేస్తున్నారు. కారోబార్ బుజ్జిబాబు, సిబ్బంది గుండ్ల సురేష్, ఆనంద్, కూలీలు తదితరులు పనులు ముమ్మరంగా చేయిస్తున్నారు. పచ్చని చెట్లు పెరగడంతో కాటాపూర్ క్రాస్ నుండి ఆశ్రమ హై స్కూల్ దాక పెరిగిన పచ్చని చెట్లు హరితహారం వలే అబ్బుర పరుస్తున్నాయి. ప్రయాణికులు, పాదచారులకు ఎండ తగలకుండా నీడ నిస్తున్నాయి. చెట్ల నీడలోనే ప్రయాణికులు సేద తీర్చుకుంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు రోడ్డు వెంబడి వెళ్తున్న క్రమంలో పచ్చని చెట్ల పెంపకాన్ని చూసి ఎంతో అద్భుతంగా ఉందంటున్నారు.

# కేసిఆర్ హ్యాట్రిక్ సాధిస్తారు

### ఉద్యమకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి



**గోవిందరావుపేట (ములుగు), నవంబర్ 26, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఖాయమని ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి తెలిపారు. ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ సాధించుకున్న ఉద్యమ వీరుడు సిఎం కేసిఆర్ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాడని అన్నారు. పదేళ్ల కేసిఆర్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఆర్థికంగా ప్రజలు ఎదిగారని, దళారీ వ్యవస్త తగ్గిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం, ఐటీ రంగాల్లో ముందుందని ఆయన అన్నారు. సిఎం కేసిఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ములుగు జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నో ఏళ్ల ఏటూరు నాగారం కల ఫలించి డివిజన్ ఏర్పాటు, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం, మల్లంపల్లి మండలం, ములుగు మున్సిపాలిటీ ప్రకటించడం జరిగిందని తెలిపారు. రైతు బందు, రైతు బీమా పథకం, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్, గృహలక్ష్మీ, బీసీ బందు తదితర పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు న్నాడని అన్నారు. ములుగు జిల్లాలో సు మారు 45 వేల ఎకరాలు పోడు భూము లకు పట్టాలి చ్చారని పేర్కొన్నారు. కేసిఆర్ మళ్లీ గెలిస్తే భూమి ఉన్న లేకున్న ఎవరైనా చనిపోతే కేసిఆర్ బీమా పథకంలో రూ. 5 లక్షలు చెల్లిస్తారని, ఆసరా పెన్షన్‌లు రూ. 5016లు, దివ్యాంగుల పెన్షన్ రూ. 6016 లు చెల్లిసా ్తరని తెలిపారు. సంక్షేమానికి పెద్దపీట వేసి, ములుగును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కేసిఆర్ పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించుకోవాలని బిక్షపతి పిలుపునిచ్చారు.

# ములుగు వార్త

## పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఉద్యోగులు



**ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :** ములుగు జిల్లాకు చెందిన ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నందున, జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలీటేషన్ సెంటర్‌లో ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును ఉద్యోగులు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలీటేషన్ సెంటర్‌ను పర్యవేక్షించారు. ఉద్యోగుల సౌకర్యార్థం సోమ, మంగళవారం లో రెండు రోజులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చునని అధికారులు తెలిపారు.

## గణేష్‌లాల్ పల్లెలో 120 మంది బిఆర్ఎస్‌లో చేరిక

### గులాబీ కండువాతో పార్టీలోకి ఆహ్వానించిన పోచంపల్లి



**ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :** ములుగు మండలం జీవంతరావు పెల్లె గ్రామ పంచాయతీ పల్లె పరిధిలోని గణేష్ లాల్ పల్లె గ్రామానికి చెందిన వార్డు సభ్యులు లావుడియా గణేష్, కొండబోయిన దిలీప్, గ్రామ కమిటీ అధ్యక్షులు కలాలి సహదేవ్ ల ఆధ్వర్యంలో ఆదివారం వివిధ పార్టీల నుండి 120 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరేందుకు వచ్చిన వారికి ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొండబోయిన స్వామి, శ్రీను, అంగోతు భూపాల్, తారక్, అజ్మీర చంటి తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర్ల సమస్యల పరిష్కానికి కృషి చేస్తా

### బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు



**ఏటూర్‌నాగారం, నవంబర్ 26, ప్రభాతవార్త:** కుమ్మర్ల సమస్యల పరిష్కానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు (క్ష్మణ్ బాబు) అన్నారు. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో ములుగు జిల్లా కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా కుమ్మర్ల సంఘం అధ్యక్షులు ఆషాడపు దేవేందర్ ప్రజాపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో లక్ష్మణ్‌బాబును ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆషాడపు దేవేందర్ ప్రజాపతి మాట్లాడుతూ మానవ సమాజానికి నాగరికత నేర్పింది మొదటిగా కుమ్మర్లేనని గుర్తు చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా కుమ్మర్ల స్థితి గతులు మారలేదని, మా సమస్యలు తెలిసిన స్థానిక కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం అధృష్టంగా భావిస్తున్నామని వారికి మా జిల్లా కమిటీ తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజ ేస్తున్నా మని అన్నారు. కుమ్మరుల పలు సమస్యలు పరిష్క రించాలని కోరుతూ లక్ష్మణ్‌బాబుకు అషాడపు దేవేందర్ వినతిపత్రం అందజేశారు.

# 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ములుగుకు చేసిన అభివృద్ధి ఏమిటి ?

**సిఎం కేసిఆర్ ఒక్కడే చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ సాధించాడు**

**ములుగును అభివృద్ధి చేసింది సిఎం కేసిఆర్**

**గిరిజనులకు పోడు పట్టాలిచ్చిన ఘనత కేసిఆర్‌దే**

**రెండు సార్లు గెలిచిన సీతక్క చేసిన అభివృద్ధి ఏది ?**

**రైతు బంధు పథకం రేపటి నుండి ఖాతాల్లో జమ అవుతాయి**

**వెంకటాపూర్‌లో ఇంటింటా ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి**

*ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :*

60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ తన పాలనలో ములుగు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏంటని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని ఇంచెంచెర్వుపల్లి, పాపయ్యపల్లె, సింగరకుంట పల్లె, నర్సాపూర్, రాజేశ్వర్ రావు పల్లె, కేశవాపూర్, చాతరాజు పల్లె, తిమ్మాపూర్, పాలంపేట, జవహర్ నగర్, లింగాపూర్ తదితర గ్రామాల్లో ఆమె ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు, యువతీ యువకులు, మహిళలు



కోలాటాలు, డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికి తమ అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాను జిల్లాగా ప్రకటించి అభివృద్ధి చేసింది సిఎం కేసిఆర్ అని ఆమె పేర్కొన్నారు. 20 ఏళ్ల అనుభవం ఉండి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీతక్క ములుగు నియోజకవర్గానికి చేయాల్సి న పని గురించి కనీసం ఏనాడు అయినా కేసిఆర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చిందా, అభివృద్ధిని పట్టించుకుందా అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట కోసం సచ్చే దాకా పనిచేసే అటువంటి తత్వం నాదని, నా కుటుంబం నాకు నేర్పిందని, నన్ను మీరంతా ఆశీర్వదించి ఓటు వేయాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని నాగ జ్యోతి కోరారు. కొత్తగా కేసిఆర్ ప్రవేశపెట్ట బోయే పథకాలతో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కేసిఆర్ బీమా పథకంలో రూ. 5 లక్షలు ఇస్తారని, ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇస్తారని ఆసరా పెన్షన్ రూ. 5016 లు, దివ్యాంగులకు రూ. 6016 లు, మహిళలకు రూ. 3 వేలు నెల నెల సహాయం అందిస్తామని, గ్యాస్ సిలిండర్ రూ. 400 లకే ఇస్తామని నాగజ్యోతి తెలిపారు. కేసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జవహర్ నగర్ గ్రామంలో వివిధ పార్టీల్లో 150 మంది బిఆర్ఎస్ లో చేరారని ఆమె అన్నారు. ములుగులో స్థానికంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ కేసిఆర్ ములుగును జిల్లా గా చేసి అభివృద్ధి చేశారని, మల్లంపల్లిని మండలంగా ప్రకటించా రని, ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ చేయడం, ములుగును మున్సిపాలిటీగా చేయడం, ఏటూరు నాగారం లో ఫైర్ స్టేషన్‌ను మంజూరు చేయడం జరిగిందని జ్యోతక్క పేర్కొ న్నారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ఇంటింటా ప్రచారం చేయాలని



ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ సాంబారి సమ్మారావు, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణా రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూర్యనేని మురళీధర్ రావు, సూర్యనేని ప్రసాద్ రావు, జిల్లా నాయకులు మల్క రమేష్, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ తండ రమేష్, డిసిసిబి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావు, ఎంపీటీసీ గోపు స్వప్న వాసుదేవ రెడ్డి, జవహర్ నగర్ సర్పంచ్ శనిగరపు రమ రమేష్, రాజేశ్వర్‌పల్లె సర్పంచ్ వేములపల్లి రమ రవీందర్, లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి, పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ మాద్దుల రమేష్, నాయకులు కూరేళ్ల రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్తీక పౌర్ణమి

**- ఓ వైపు వ్రతాలు.. మరోవైపు దీపారాధనలు..**

**- ఆలయాల్లో పూజలకు ఏర్పాట్లు**

*పరకాల- ప్రభాతవార్త*

కార్తీక మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమికి ప్రత్యేక విశిష్టత ఉంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న శివ, వైష్ణవ, శక్తి పీఠాలన్నీ మారుమ్రోగనున్నాయి. ప్రధానంగా కార్తీక సోమవారం రోజే కార్తీక పౌర్ణమి రావడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఆలయాలన్నీ కార్తీక దీపాలతో కార్తీక శోభ సంతరించుకోనున్నాయి. సూర్యోదయానికి ముందే మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలి గించేందుకు ఆయా ప్రాంతాల్లోని శివాలయాలకు చేరు కుంటారు. దీంతో ఆలయాలన్నీ కార్తీక దీపకాంతులతో వెలు గొందనున్నాయి. ఆలయ ప్రాంగ ణంలో మట్టి ప్రమిదలు, ఉసిరికాయ, నిమ్మ కాయ పరిదల్లోనూ మరికొందరు పిండి ప్రమి దల్లోనూ నెయ్యి, నువ్వుల నూనెతో దీపాలు వెలిగించి తమ కోర్కెలు తీర్చాలని, కొందరు కోర్కెలు తీరాయని మరికొందరు మొక్కు కుంటారు. ముఖ్యంగా శివునికి ప్రీతిపాత్రమైన జ్వాల తోరణ కార్యక్రమం రాత్రి 7గంటల నుంచి ఆల యాల్లో వైభవోపేతంగా చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని చూసేం దుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయాల లోపల ఆలయాల ఆరుబయట ప్రాంతాల్లో ఉండి జ్వాలాతోరణ కార్యక్రమం కనులారా చూసేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. కాగా శివాలయాలతో పాటు వైష్ణవ అమ్మవారి ఆలయాలు, తదితర దేవాలయాల్లో కూడా మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలను వెలిగిస్తారు. పౌర్ణమిని పురస్క రించుకొని ఆలయాల్లో ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, కుంకుమార్చన, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు ఆల యాల ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. మహిళలు తలస్నానాలు చేసి సూర్యోదయానికి ముందు సూరోదయనంతరం సమీప శివాలయాల్లో దీపాలను వెలిగించేందుకు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుంటారు. ప్రధానంగా కార్తీక పౌర్ణమి రోజు పరకాల పట్టణంలోని భవాని కుంకుమేశ్వరస్వామి ఆలయం, శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్లపల్లి సంపత్‌కుమార్‌శర్మ,



వెంకటేష్‌కుమార్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు తదితర కార్యక్రమాలు నిర్వహి స్తారు. అలాగే గుడిమిట్ట శివాలయం, భక్తాంజ నేయ స్వామి ఆలయం, దక్షిణముఖ అంజనేయ స్వామి దేవాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం, సాయిబాబా దేవాలయంలో కార్తీకపౌర్ణమి దీపోత్సవం జ్వాలాతోరణ కార్యక్ర మాలు నిర్వహిస్తారు. అన్ని ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఓటుహక్కు ద్వారా రాజ్యాంగాన్ని రక్షించండి

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :*

ప్రపంచ చరిత్ర జ్ఞానపుటల్లో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాజ్యాంగానికి ప్రత్యేకస్థానం ఉందని అంబేద్కర్ ఆశయ సాధన సారథులు ఆచార్య సమ్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశ త్రివర్ణ పతకానికి ప్రతీ రూపము డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, దేశ ప్రజల ఆత్మగౌరవం, భారతదేశ త్రివర్ణ పతకం, దేశ ప్రజల రక్షణ భారత రాజ్యాంగం, అవివేకపు ఆలోచనలు అంతర్ భూభాగంలో కలిపివేయగల శక్తి అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని అక్షరాలకు కలదని, సామాన్యులకు ఓటువేసే హక్కు అంబేద్కర్ కల్పించగా సామాన్యుల ఓట్లతో చలామణి అవుతున్న నాయకులు రాజ్యాంగ సంస్కరణ సవరణల అమలు కృషిని పెడచెవి పెడుతున్నారని, సర్వజాతి మానవాళికి జాతీయ పతాకం ఎంత ప్రధానమో రాజ్యాంగ హక్కుల ప్రతిరూపం కూడా



అంతే ముఖ్యం అన్నారు. నేను సైతం రాజ్యాంగ రక్షణలో పోరాట యోధునిలా శక్తివంచన లేకుండా కృషి సల్పగల సమర్థవంతమైన పాత్ర పోషించగలనని ఆశిస్తూ అలాంటి ఆచరణ అమలుకోసం మనమందరం సిద్ధంగా ఉండాలన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

*మహబూబాబాద్,నవంబర్26,ప్రభాతవార్త*



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొంది ంచేందుకు అనేక కష్టాలు పడ్డాడన్నారు. దేశంలోనే సబ్బండ వర్గాలను దృష్టిలో ఉంచుకొని అందరికి సమన్యాయం జరిగే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద శశి, తప్పెట్ల వీరన్న, వాసం ఆనంద్, భీమా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎర్రబెల్లి మాలతి

*రాయపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని ఏకేతండా, బాలు నాయక్ తండా, సుభాష్ తండా, గణేష్ కుంట తండా లలో ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోడలు ఎర్రబెల్లి మాలతి ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, భూక్యా గోవింద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు

*గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త*



ఎన్నికల వేళ ప్రజల ముందుకొచ్చి కల్లబొల్లి హామీలు వల్లిస్తున్న కాంగ్రెస్, బిజెపిల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని గుండెంగ ప్రాంతంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చావు నోట్లో తల దూర్చి తెలంగాణాను సాధించి ఈ పదేళ్ల పాలనలో రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసిన సిఎం కెసిఆర్ ప్రభుత్వాన్నే తిరిగి రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. బిఆర్ఎస్‌ను గెలిపించుకోకుంటే రాష్ట్రం అంధకారంలో మునిగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఎండి కాసిం, ఆరె వీరన్న, బోడ కిషన్, ముక్కా లక్ష్మణ్‌రావు, సురేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో పోలీసుల కవాతు

*గంగారం, నవంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని మడగూడ, గంగారం గ్రామాల్లో ఆదివారం గంగారం పోలీసులు కేంద్ర సాయుధ బల గాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దిలీప్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించేందుకు పోలీసు బలగాలు గ్రామాల్లో కవాతు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. మండల ప్రజలు ఈనెల 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో నిర్భయంగా పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఆరూరికే బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు

హసన్పర్తి నవంబర్ 26 (ప్రభాతవార్త): ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో 66వ డివిజన్ హసన్పర్తి మండల ప్రజలు ఆరూరి రమేష్ కు బ్రమరతం పడుతున్నారు. ఎన్నికల ప్రచార సభలకు గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఆరోరి రమేష్ విజయాన్ని ఆకాం క్షిస్తూ బతుకమ్మలతో స్వాగతం పలుకు తున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి రమేష్ మాట్లాడుతూ డివిజన్లో సుమారు 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నట్లు తెలిపారు అంతేకాకుండా కిడ్స్ క్రాస్ నుంచి అనంతసాగర్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం సైతం సాంక్షన్ చేసుకొని ఉన్నామని గుర్తు చేశారు ప్రజలు మరోసారి అత్యధిక మెజారిటీతో



తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇతర పార్టీ నాయకులు మేము వస్తే అన్నీ చేస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నప్పటికీ తాను మాత్రం చేసిన అభివృద్ధిని చూడమని కోరుతున్నానని కోరారు. కల్లిబిల్లి మాటలు చెప్పే నాయకులను నమ్మి సమగ్రంగా జరుగుతున్న అభివృద్ధికి ఆటంకాలు కలిగించవద్దని రాబోయే 30వ తారీకు జరిగే ఎన్నికల్లో గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్య క్షుడు పాలెపెట్టి శ్రీధర్, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ లలిత యాదవ్, ఏనుగుల రాకేష్ రెడ్డి, కందుకూరి చంద్రమైహన్, ఏసంత్వరం సురేందర్ రెడ్డి, పిట్టల కుమార స్వామి, గోపరాజు యాదగిరి, గోపరాజు నరసయ్య, గోపరాజు డాన్స్ కుమార్ స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు రజిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్పై మాట్లాడుతున్న రేవంత్రెడ్డి 'ఖబడ్దార్'

**-రైతు సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**-తన హయాంలోనే మండలంలో అభివృద్ధి**
**-మండలంలో జోరుగా కొనసాగిన పెద్ది ప్రచారం**

చెన్నారావుపేట, నవంబర్ 26, (ప్రభాతవార్త) కరెంటు సరఫరాపై ఇప్పటి వరకు స్పష్టత లేక పూటకో మాట్లాడుతున్న రేవంత్రెడ్డి ఖబడ్దార్





అంటూ నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్రెడ్డి ఘాటుగా విమర్శించారు. మూడో విడత ఎన్నికల ప్రచారం మండలంలోని పాపయ్యపేట, బోజర్వు, పుల్లయ్యబోడుతండా, తిమ్మరాయినిపహాడ్, జోజిపేటనారాయణతండా, రాజీవ్నగర్కాలనీ, లింగ్యతండా, అక్కల్చెడ చెన్నారావుపేట, పాతముగ్దుంపురం గ్రామాల్లో ఆదివారం కొనసాగింది. ఆయా గ్రామాలు, గిరిజన తండాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిని బోనాలు బతుకమ్మలతో స్వాగతించారు. అలాగే తిమ్మరాయిని పహాడ్లో గ్రామ సర్పంచ్ కొండవీటి పావని ప్రదీప్ కుమార్ల ఆధ్వర్యంలో గజ మాలతో సన్మానించగా గ్రామ సమీపంలోని పంట పొలాల వద్ద మహిళా కూలీలతో పెద్ది ముచ్చ టించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రైతులకు 24గంటల ఉచిత కరెంటుతో పాటు రైతుబంధు, రైతు భీమా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్దే అన్నారు. అలాంటిది అవగాహన లేక రైతులకు మూడు గంటల విద్యుత్ సరఫరా ఇస్తామని కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి వాఖ్యలను ప్రజలు తమ ఓటుతో తిప్పికొడు తారన్నారు. కాంగ్రెస్ పార్టీలో నేటికి ఎలాంటి స్పష్టమైన హామీలు లేవన్నారు. ముఖ్యమంత్రి కోసమే ఎంతో మంది పోటీ పడుతున్నా రన్నారు. రాష్ట్రానికి కేసిఆర్ అని తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు.

**-కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం....**

నాడు దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏమిలేదన్నారు. హత్యారాజకీయాలు, అరాచకాలు రాజ్యమేలేటివన్నారు. పదవులు ఉన్నా లేకున్నా తన జీవితం ఎల్లప్పుడు ప్రజాసేవకే అంకితం అన్నారు. అంతే తప్పా ఈ మండలానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి కేవలం ఎన్నికల ముందే గ్రామాలకు వస్తాడ న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు రవీందర్రెడ్డి, కృష్ణారెడ్డి, పత్తినాయక్, బాల్నె వెంకన్న, బుర్రి తిరుపతి, బద్దునాయక్, కుండె మల్లయ్య, తూటి శ్రీనివాస్, ఎండి రఫి, రాంరెడ్డి, కంది కృష్ణ చైతన్య, సర్పంచ్లు లక్ష్మి విజయ భిక్షపతి, సమ్మునాయక్, పావని ప్రదీప్ కుమార్, విజయరాణి బాలజోజి, అరుణ వీరాసింగ్, లావణ్య సాంబ య్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులకు అండగా ఉంటా....

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్రావు....**

తొర్రూరు,నవంబర్ 26,(ప్రభాతవార్త) ప్రైవేటు ఉపాధ్యాయులకు అండగా ఉంటానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.ఆదివారం స్థానిక ఎల్వైఆర్ గార్డెన్లో దయాకర్ రావు గెలుపే లక్ష్యంగా ప్రైవేటు స్కూల్స్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రైవేటు స్కూల్స్ యజమాన్యం, ఉపాధ్యా యుని, ఉపాధ్యా యులు ప్రతి ఒక్కరు దయన్న గెలుపుకు సహకరి స్తామని వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి దయాకర్ రావు మాట్లాడుతూ మీరంతా చదువు కున్న మేధావులని బిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు ప్రభుత్వం వచ్చాక తేడాను మీరు గమనించాలని కావున రాబోయే ఎన్నికల్లో మంచి చేసిన ప్రభుత్వాన్ని ఎనుకుంటారని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు.తొర్రూరు పట్ట ణానికి చేసిన అభివృద్ధి పనులను గుర్తించాలని




ఇప్పటికే తొర్రూరును ఆర్డిఓ డివిజన్, మున్సిపాలిటీ, వందపడకల ఆసు పత్రిని తీసుకొ చ్చామని రాబోయే రోజుల్లో ఇంజ నీరింగ్ కళాశాల కూడ తీసుకొ స్తామని కరోనా సమయంలో ప్రతి ప్రైవేటు ఉపాధ్యా యులకు నిత్య వసర సరుకులు పంపిణీ చేశానని ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డ్స్ ఇప్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.అదే విధంగా ఇప్పటికి స్థలం ఉండి ఇల్లు కట్టుకున్న వాళ్ళకి ఐదు లక్షల గృహలక్ష్మి పథకం కిందా ఇస్తామని అలాగే మైనార్టి బీసీలకి బిసి బంధు,దళితులకు దళిత బంధు,గిరిజనులకు గిరిజన బంధు ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.మాయ మాటలు చెప్పే కా ంగ్రెస్ అభ్యర్థిని మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇప్పటికే ప్రజలు మోసపోయామని గుర్తిస్తున్నారన్నారు. అలాంటి దుస్థితి మన దగ్గర రాకుండా చూసు కోవాలని అభివృద్ధి చేసిన ప్రభుత్వానికి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికాస్, లిటిల్ఫ్లవర్, ఆర్యభట్ట, అభ్యాయస్, రత్న, పిఎస్ఆర్,స్కూల్స్ కర స్పాండెంట్లు తాళ్లపల్లి రమేష్,హనుమాండ్ల దేవేందర్ రెడ్డి,నీలకుర్తి మధుకర్రెడ్డి,నరేష్ రెడ్డి,రమేష్, పొనుగోటి సోమేశ్వర రావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.



వరంగల్ వార్త

## తేనెటీగల పెంపకంపై ఎస్.ఆర్ యూనివర్సిటీ విద్యార్థులచే ప్రదర్శన

ఎల్కతుర్తి నవంబర్ 26 (ప్రభాతవార్త):



ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామీణ వ్యవసాయ కృషి కార్యక్రమంలో భాగంగా అర్.ఎ.పి.డ.బ్లు ఎస్.ఆర్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు వి.లయ, బి.సుస్మిత, ఆ.అమృత శర్మాని, డి.కీర్తి, డి.పూజిత, జిమనీషా పాల్గొన్నారు. దామెర గ్రామ ప్రజలకు తేనెటీగల పెంపకం, సంబందించిన పెట్టుబడి, రాబడి, కలిగే లాభాలను గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధ్యాపకులు సిహెచ్. సుచిత్ కుమార్, డా.రాథోడ్ లాల్ సింగ్, మాట్లాడుతూ తేనెటీగల పెంపకం అనేది తక్కువ పెట్టుబడి ఎక్కువ రాబడితో కూడిన వ్యవసాయ అనుబంధ వ్యవస్థ అని, దీని వల్ల తేనె మాత్రమే కాదు, అనేక తేనెటీగ సంబంధిత పదార్థాలు రాబట్టు కోవచ్చని తేనెటీగలు చేసే పరాపరాగ సంపర్కము ద్వారా పంట ఉత్పత్తి కూడా పెంచుకోవచ్చని గ్రామ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చాలా మంది రైతులు, గ్రామ సర్పంచ్ శ్రీ రవీందర్ రెడ్డి పాలక వర్గం పాల్గోని, విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు.

## అందరూ ఓటింగ్లో పాల్గొనాలి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 (ప్రభాతవార్త :



ఓటు మన హక్కు.. ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిది కాబట్టి ఈనెల30న జరిగే శాసనసభ ఎన్నికలలో ఓటర్లందరూ పాల్గొనాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు విజ్ఞప్తిచేశారు. యూని వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థులతో కలిసి అందరూ ఓటు వేయాలనే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ అర్బన్ ప్రాంతంలో ఓటింగ్ 50నుంచి 60శాతం మధ్యనే జరుగుతుందని, విద్యావంతులు ఉన్న ప్రాంతాలలో కూడా ఓటింగ్ జరగకపోవడం ప్రజాస్వామ్య నికి మంచిది కాదని, అందరూ ఓటింగ్లో పాల్గొనాలని, ప్రలోభాలకు లొంగకుండా ఓటువేసి ప్రజా స్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మొదటి సారి ఓటుహక్కు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రేడియాలజిస్ట్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎస్సార్ డయాగ్నోస్టిక్ అధినేత

ప్రభాతవార్త- సుబేదారి:



తెలంగాణ రాష్ట్ర రేడియాలజిస్ట్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎస్సార్ డయాగ్నోస్టిక్ సెంటర్ అధినేత డాక్టర్ తళ్ల రవిగౌడ్ ఎన్నిక య్యారు. తన కార్యాలయంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్య క్షులు బొనగాని యాదగిరి గౌడ్ వారిని సన్మానించారు. ఈ కార్యక్ర మంలో తాళ్లరవిగౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తన యొక్క బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా గౌడ సంఘం నాయకులు బత్తిని రమేష్గౌడ్, పెరుమాండ్ల అనిల్గౌడ్, కంకటి సాగర్గౌడ్, నాగపూరి బాబుప్రకాష్గౌడ్లు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 1కె రన్



జనగామ టౌ న్, నవంబరు 26 ప్రభాతవార్త :
75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మూవ్మెంట్ 21 జనగామ జిల్లా రెస్పాన్సిబుల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 1కెఎం రన్ ప్రారంభించినట్లు కార్యక్రమ అధ్యక్షులు అభిషేక్ జోషి తెలిపారు. ఈసందర్భంగా జరిగిన 1కెరన్ కార్యక్రమం జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ వద్ద రాజ్యాంగ పీఠిక చదివి ప్రారంభించి అక్కడి నుంచి నెహ్రూపార్కు మీదుగా స్థానిక బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరింది. ఈసందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎనర్సీ మెంబర్ డాక్టర్ ప్రీతి దయాల్ మాట్లాడుతూ మన రాజ్యాంగంపై అవగాహన కల్పించడమే ఈ రన్ ఫర్ కాన్సిస్టిష్యన్ 1కెఎం రన్ కార్యక్రమం లక్ష్యం అన్నారు. ఈ రన్‌లో పాల్గొనడం ద్వారా మనం రాజ్యాంగ విలువ లైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రా తృత్వం బలోపేతం చేయడానికి భాగస్వాము లుగా కట్టుబడి ఉంటామని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కుల వలననే ఈస్థాయిలో ఉన్నామని, అందుకనే ప్రతీ ఒక్కరం రాజ్యాంగం చదవాలని అన్నారు. మూవ్మెంట్ 21 ఎస్సార్సీ మెంబర్ దీప్తి రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో కుల, మత, వర్గ, లింగ, వర్ణ విబేధాలు లేకుండా ప్రజలందరిని గౌరవించడం, సోదరభావాన్ని, సౌభ్రాతృ త్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకొని నడుస్తున్న సంస్థ మూవ్మెంట్ 21 పీపుల్ అసోసియేషన్ అని అన్నారు. భారత రాజ్యాంగ ఆదర్శాలను, లక్ష్యాలను ప్రజలకు అవగాహన తీసుకరావడంకోసం ప్రతీ ఒక్కరు మూవ్మెంట్ 21లో చేరి డిగ్నిఫైడ్ ఇండియాలో భాగస్వాము లు కావాలన్నారు. తదనంతరం రాజ్యాంగం పీఠిక చదువుతూ ప్రతిజ్ఞ చేసి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం రన్‌లో పాల్గొన్న వారందరికి సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో మూవ్మెంట్ 21 డీఆర్సీ మెంబర్స్ సాయికిరణ్, మహేష్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, డాక్టర్ మహేష్‌కుమార్, లగిశెట్టి ప్రభాకర్, జి.కృష్ణ, రత్నాకర్, సోమానర్సింహాచారి, సోమేశ్వర్, సతీష్‌కుమార్, మేకలగిరి, అశోక్, నరేందర్‌రెడ్డి, భాస్కర్, ఆశిష్, సదానందం, సత్యం, రమేష్, ప్రవీణ్, హరీష్, మీరా, రిషిధర్, రోహిత్, సుశాంత్, కరాటే మాస్టర్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
భారతదేశ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగం నిర్మించుకోవడానికి పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలతో స్వేచ్ఛను అంతస్తులోను, అవకాశములోను సమానత్వంను చేకూర్చుటకు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యమత్యమును, అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిస్థా పూర్వకంగా తీర్మానించుకొని మనంగా రూపొందించుకున్న భారత రాజ్యాంగాన్ని 1949, నవంబరు 26న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకొన్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేముగా సమర్పించుకుంటున్నామని ఇందుకు కట్టుబడి ఉంటామని సత్యనిష్ట పూర్వకంగా ప్రమాణం చేస్తున్నామని అందరిచేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానికసంస్థలు సుహాసిని, సీపీఓ ఇస్మాయిల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, సూపరింటెండెంట్లు మన్సూర్ అలీ, శ్రీనివాస్, డీటీలు శంకర్, నరేష్, సంధ్య, కలెక్టరేట్ కార్యాలయ విభాగాల అధిపతులు, సిబ్బంది తదితరులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



బచ్చన్నపేట, నవంబరు 26 ప్రభాతవార్త :
మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామానికిచెందిన దేవరాయ పోచమ్మ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి ఆదేశాల మేరకు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా పోచమ్మ కుమారునికి అండగా ఉంటామని నాగిరెడ్డిపల్లి బీఆర్ఎస్ కార్యకర్తలు తమ ప్రగాడ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భవాని శశిధర్‌రెడినడ, ఉపసర్పంచ్ బూడిద శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు గొల్లపల్లి మల్లేశం, వార్డుసభ్యులు గొల్లపల్లి లక్ష్మి, యాదగిరి, మల్లేశం, కర్రె మహేష్, బంగారి సురేష్ బొడికె చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

పాలకుర్తి, నవంబరు 26 ప్రభాతవార్త :
పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ మోకిల సత్యనారాయణ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌పార్టీతోనే గిరిజనులకు పెద్దపీట

-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి
- మీ బిడ్డలాంటి అభ్యర్థి యశస్వినిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి
-హనుమాండ్ల రాజేందర్‌రెడ్డి
-యశస్వినిరెడ్డికి బ్రహ్మరథం పడుతున్న తండావాసులు



దేవరుప్పుల, నవంబరు 26 ప్రభాతవార్త :
దేవరుప్పుల మండలం పెద్దతండా, మాధాపురం, తూర్పుతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు, కార్యకర్తలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని అనంతరం సభలో మాట్లాడారు. ఈసందర్భంగా యశస్వినిరెడ్డి మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని నాలుగుకోట్ల ప్రజలు ఒక్కరు కూడా అభివృద్ధికి నోచుకోలేదని, కేవలం కల్వకుంట్ల కుటుంబం మానరతమే బాగుపడిందని, తెలంగాణ కోసం 1200మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే ఏ ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించని బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతీ ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఆరు గ్యారంటీ కార్డులను అమలు చేస్తామన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్నీ వర్గాల ప్రజలకు లబ్ధి చెందారని, అభివృద్ధి కూడా కాంగ్రెస్ హయాంలో జరిగాయని, రాబోయే నాలుగు రోజులు ప్రతీ ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కష్టపడి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూరినత, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనగామ వార్త



## బుగులు వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్న జిల్లా జడ్జి



చిల్పూర్, నవంబరు 26 ప్రభాతవార్త :
చిల్పూర్ మండలంలో ప్రసిద్ధిగాంచి పేరుపొందిన శ్రీబుగులు వేంకటేశ్వరస్వామిని దైవ దర్శనంగా ఆదివారం కోఆపరేటీవ్ ట్రిబ్యునల్ కోర్టు అదనపు జిల్లా జడ్జి ఎకోల్లు సత్యేంద్ర వారి కుటుంబ సభ్యులతో కలిసి చిల్పూర్‌గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇందిరా, నాజిర్, శ్రీకాంత్, కోర్టు మేనేజర్ సోని, యోగా గురువు రాజేందర్, యోగ సాధకులు లకావత్ చిరంజీవి నాయక్, ఈగ వెంకటేశ్వర్లు, కమలాకర్, సుమ, స్రవంతి, బత్తుల శైలజ, రాజుకుమార్, రాజు, వెంకటేశ్వర్లు, సరిత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న జిల్లా అధికారులు




జనగామ, నవంబరు 26 ప్రభాతవార్త :
జనగామ పట్టణంలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలోని పోస్టల్ బ్యాలెట్ (ఫెసిలిటీ సెంటర్)లో ఆదివారం నాడు జిల్లా అధికారులు స్వీఫ్ నోడల్ ఆఫీసర్ వి.వినోద్‌కుమార్, డీపీఆర్వో పి.రాజేంద్రప్రసాద్, బచ్చన్నపేట, తరిగొప్పుల తహసీల్దార్లు నాగదివ్య, విశాలాక్షీ తదితరులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ వచ్చిన వారు, ఓటు వేయని ఉద్యోగులు వెంటనే ఓటు వేయాలని ఆయన కోరారు.

## సీఎస్‌సి ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు

చిల్పూర్, నవంబరు 26 ప్రభాతవార్త :
చిల్పూర్ మండలం నష్కల్ గ్రామపంచాయతీ వద్ద కామన్ సర్వీస సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం లేబర్ కార్డు దారులకు ఉచితంగా 26రకాల వైద్యపరీక్షలు చేశారు. పదిరోజులకు వైద్యులకు రిపోర్ట అందచేయడం జరుగుతుందని డాక్టర్‌సయ్యద్ జమీద్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, వెంకటేశ్, మహ్మద్ అఫ్రోజ్‌ఖాన్, బుచ్చి బాబు, అనూష, స్వప్న, వెంకన్న, రాము, గ్రామ ప్రజలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# కుర్మపల్లిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

**-ప్రజాప్రతినిధి, నాయకుడిదే పై చేయి -అనుమతులు లేని ఫంక్షన్ హాలుకకు మట్టి తరలింపు**

**-కుంట భూములను సైతం మింగేస్తూ -లక్షల్లో ప్రభుత్వ ఖజానాకు గండి-పట్టించుకోని అధికారులు**





చింతపల్లి ప్రభాతవార్త:

చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామ శివారు కెనాల్ మట్టిని అక్రమంగా ఒక ప్రజా ప్రతినధి భర్త ఎటువంటి అనుమతులు లేకుండా కుర్మేడు గ్రామంలోని ఒక నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లతో మట్టిని తరలిస్తున్నాడు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కుర్మేడు గ్రామంలోని కుంట భూములను నింపుతూ యాదేచ్ఛగా మట్టితో పుడుస్తున్నారు. వందల ఏండ్ల నుండి చెరువు శిఖం వూరే కుంటగా పిలవబడుతున్న కుంటలను, కట్టలను పుడుస్తూ ఇండ్ల నిర్మాణాలు, ఫంక్షన్ హాల్‌లను నిరిన్మస్తున్నా వారికి మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడి మట్టి మాఫియాను అడ్డుకునేవారే లేరా అని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. కురంపల్లి గ్రామంలో రోజు రోజు జోరుగా మట్టి మాఫియగా రెచ్చిపోతుంది. ఆ గ్రామ శివారులో గల కెనాల్ మట్టి గుట్టలుగా ఉన్నా మట్టి కుప్పలు మాఫియా చేతుల్లో కరిగిపోతున్నాయి. రాత్రి, పగలు మట్టి మాఫియా కొనసాగడంతో గ్రామం నుండి వెళ్లే ప్రధాన రహదారులు పూర్తిగా గుంతల మాయంగా మారుతున్నాయి. ఇక్కడి నుండి తరలించిన మట్టిని కుర్మేడు గ్రామంలోని సర్వే నెంబర్‌లు 84/85/86 ప్రభుత్వ శిఖం భూమలలోని వూరే కుంటను మింగుతూ అక్రమంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణనానికి, ఇండ్ల నిర్మాణాలకు తరలిస్తున్నారు. గ్రామంఓల వూరె కుంటగా పిలువ బడుతూ వందల ఏండ్ల నుండి నీటిని నిల్వ చేస్తూ పంట పొలాలకు, బోరు బావులకు నీటిని అందిస్తున్న కుంటను కొందరు మట్టి తినే మాఫియా కాసులకు కక్కుర్తి పడి ప్రజల జీవనొపదీని, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ మట్టితో కుంటలను, చెరువులను సైతం నామరూపాలు లేకుండా మింగేతున్న ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏ మాత్రం పట్టించుకోవడంపై ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అదికారులు స్పందించి అక్రమ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అడ్డుకట్ట వేసి, ప్రభుత్వ భూములు, కుంటలను అక్రమార్కుల చేతిలో పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా జ్వాలా తోరణ ఉత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం కార్తీకమాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగాకార్తీక పూర్ణిమ సందర్భంగా జ్వాలా తోరణఉత్స వం, ఆకాశదీపోత్స వం, దీపారాధనలు, మహా కార్తీకదీపోత్స వం, ప్రదోషకాల పంచామృత అభిషేకములు, బిల్వఅర్చనలు, గుడిసేవలు, అన్నప్ర సాదవితరణ, కార్తీక విశేష అర్చనలుఅత్యంత ఘనంగా జరిగాయి. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, దుర్గాదేవి ఆలయంలో, సాయిబాబా ఆలయంలో, సీతారామ ఆలయంలో, అరకల గణపతి ఆలయంలో, సంతానసోమేశ ్వర ఆలయంలో, అన్నపూర్ణ శివాలయంలో, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, అయ య్యప్ప ఆలయంలో, శ్రీలక్ష్మితిరుపతమ్మ ఆలయంలో, శ్రీవీరబ్రహ్మేంద్ర ఆలయంలో, శ్రీనగర్ కాలనీలోగల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వె ంకటేశ్వరస్వామి ఆలయంలో జ్వాలా తోరణములు, ఆకాశదీపోత్స వ ం, దీపారాధనలు, కా ర్తీకదామోదర అభిషేకములు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగా యి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుం జయశర్మ, భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోప ానకృష్ణమా చార్యులు, సు రేంద్రశర్మ, సుధాకర్‌శర్మ, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవా

# కార్తీక పౌర్ణమికి ముస్తాబైన ఆలయాలు





నేరేడుచర్లటౌన్ ప్రభాతవార్త

ఈనెల 27న జరుపుకోనున్న కార్తీక పౌర్ణమికి నేరేడుచర్ల పట్టణం, మండలంలోని ఆలయాలను ఆలయ కమిటీలు ముస్తాబు చేశారు. నేరేడు చర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం, మండలంలోని బూర్గులతండా గ్రామపంచాయితీ పరిధిలోని సోమప్ప దేవాలయంలో కార్తీక పౌర్ణమికి వచ్చే భక్తుల కోసం కావలసి న ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తులు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించుకో వడానికి, కారీ ్తక దీపాలు వెలిగించడానికి అత ్యధిక సంఖ్యలో వచ్చే మహిళ భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చేశారు. ఆలయ ఆవరణలో కార్తీకదీపాలు వెలిగించేందుకు సులువగా ఉండేవిధంగా బెంచీలనుఏర్పాటు చేశారు. ఆలయాలకు మండల, పట్టణం నుండే కాకుండా పరిసర మండలాల నుండి భక్తులు సం దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనను న్నందున కావలసిన ఏర్పాట్లను తీర్థ ప్రసాదాలను అందించడానికి సర్వం సిద్ధం చేశారు. సోమప్ప దేవాలయం సమీపంలో మూసీనదిలో భక్తులు పుణ్య స్నానాలుచేసి ఆలయాన్ని సందర్శించే విధంగా కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పర్యవేక్షించారు. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ

## మానవ హక్కుల వేదిక కరపత్రాల ఆవిష్కరణ

నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త

ప్రతి మనిషికి ఓటు అనే హక్కును మనం రాజ్యాంగం ద్వారా కల్పించుకున్నాం. ప్రతి మనిషికి ఒకే విలువను విధించడమే లక్ష్యం అని రాజా ్యంగ నిర్మాతడా. బిఆర్. అంబేద్కర్ సూక్తిని ఆధారంగా చేసుకొని మానవ హక్కుల వేదిక రూపొందించిన కరపత్రాన్ని ఆదివారం నేరేడుచర్లలో ఆవిష ్కరించారు. ఏదో ఒకరాయలే అని ఓటెయ్యకండి ఆలోచించి వేయండి అని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదికజిల్లా అధ్యక్షులు చింతమళ్ల గురవయ్య, ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి వీరస్వామి, అద్దంకి దశరథ, వాస పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

### కొండయ్యను పరామర్శించిన ఉషాదయాకర్‌రావు



దేవరుప్పుల, నవంబరు 26 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయిని కొండయ్య శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతుండగా ఆదివారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు బాధితుడు కొండయ్యను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, మండల రైతు కోఆర్డినేటర్ ఈదునూరి నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు చామల విక్రమ్‌రెడ్డి, మండల ముఖ్యనాయకులు ఏల సుందర్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించిన ఏల సుందర్



దేవరుప్పుల, నవంబరు 26 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలంలోని మన్‌పహాడ్ గ్రామానికి చెందిన మాజీ వాటర్ మెన్ జోగు సోమయ్య అనారోగ్యంతో ఆదివారం మరణించగా మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అనంతరం రూ. 5వేలు ఆర్థికసాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచి తన సేవాభావాన్ని బీఆర్ఎస్ మండల నాయకులు ఏల సుందర్ చాటుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వర్రె మధు, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్‌హుస్సేన్, గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి జగు వీరస్వామి, మాజీ సర్పంచ్ దావుల వెంకన్న, పార్టీ ఉపాధ్యక్షుడు దామెర యాదగిరి, నాయకులు జోగు వెంకి ఎల్లయ్య, వర్రె ఎర్రయ్య, బస్వ సోమనర్సయ్య, చింతకింది శ్రీహరి, చింతకింది సోమయ్య, యండి. షబ్బీర్, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఓటుహక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలి

చిల్పూర్, నవంబరు 26 ప్రభాతవార్త :

ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చిల్పూర్ మండలం బుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లు తమ ఐడీ కార్డు ఓటరు స్లిప్‌తో వారి బూత్‌ప్రకారం వెళ్లి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో చిల్పూర్ మండలసర్పంచ్‌ల ఫోరంఅధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, లోడం రవీందర్, పొలాపెల్లి రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్**



**ఖమ్మం,నవంబర్ 26, ప్రభాతవార్త ః**

పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన పనులు యుద్ధ ప్రాతిప దికన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, ఆదివారం ఖమ్మం నగరంలోని జిల్లా అటవీ అధికారి, ప్రభుత్వ మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలలు, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జగ్గయ్య మిల్లు ఏరియా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండలపరిషత్ అగ్రహారం ప్రాథమిక పాఠశాల, ధాంసలాపురం మునిసిపల్ కార్యాలయం, హార్వెస్ట్ ఉన్నత పాఠశాలలు సందర్శించి, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పెయింటింగ్, టాయిలెట్ మిగులు పనులు పూర్తి చేయాలన్నారు. టాయిలేట్ ల వద్ద రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. టాయిలెట్స్ లకు సంబంధించి సూచిక బోర్డులు ప్రదర్శించాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో కావాల్సి న వెలుతురుకు లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రహార గోడపై ఓటర్లను అవగాహనసరిచే పెయింటింగ్ లు వేయాలని అన్నారు. ఒకే లొకేషన్ లో ఎక్కు పోలింగ్ కేంద్రాలున్న చోట క్రౌడ్ మేనేజ్మెంట్ కి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రవేశం, నిష్కమణ బోర్డులు ప్రదర్శించాలన్నారు. శిలాఫలకాలపై పేర్లు కప్పివుంచులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, సిసి కెమెరా ఎక్కడా బిగించాలో సరైన ఆలోచన చేయాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ గురించి బూత్ లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు స్లిప్పు లెకున్నా, ఓటరు లిస్టులో పేరుంటే, ఓటు వేయవచ్చని అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటమీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేషన్ డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరి, సెక్టార్ అధికారులు కవిత, కుమార్, ఝాన్సీ, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## జిల్లాకు చేరుకున్న కేంద్ర బలగాలు

**ఖమ్మం, నవంబర్ 26, ప్రభాతవార్త ః**


ప్రశాంత వాతా వరణం, శాంతి యుత ఎన్నికల నిర్వహణకు అదనపు కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూసేందుకు క్షేతస్థాయి నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపి గౌతమ్ అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లాకు చేరుకున్న అదనపు కేంద్ర సాయూధ బలగాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు నిమిత్తం మోహరింపుతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.



## బిఆర్ఎస్, బీజేపి, ఎంఐఎంలను నిలువరిద్దాం

**భూపాలపల్లి, నవంబర్26, ప్రభాతవార్త**

బిఆర్ఎస్, బీజేపి, ఎంఐఎంలను నిలువరిద్దామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పీపుల్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ కర్ణాటక సమ్మయ్య అన్నారు. పట్టణంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆదివారం కరపత్రంను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజలు సాగించిన ఉద్యమాలపై నిర్భందాలను ప్రయోగించినా, అక్రమ కేసులు బనాయించినా తట్టుకొని నీళ్ళు, నిధులు, నియామకాల కోసం మలిదశ పోరాటం తెలంగాణ రాష్ట్రంను సాధించుకోవటం జరిగిందన్నారు. తెలంగాణలోని సహజ వనరులను కొల్లగొడుతూ ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్న కేసిఆర్ ప్రభుత్వాని సాగనంపాలని కోరారు. మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపి, ఎంఐఎంలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షుడు కామెర గట్టయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బీజేపి సర్కార్ ధరల పెంపు, ప్రవేటీకరణ విధానం అమలు వంటి అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. దేశంలోని ప్రజల మద్య విద్వేషాలను పెంచే విధంగా పాలన సాగిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ మాల సంఘాల జేఏసి కన్వీనర్ పీక కిరణ్, తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, అక్కల బాపు, లింగమల్ల సడవలిరావు, సల్లగురుగుల సంజీవ్, యుగందర్, నామాల శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.




# ఎన్నికల సూక్ష్మ పరిశీలకులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 26 – ప్రభాతవార్త:**

పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు విధులు కేటాయించిన సూక్ష్మ పరిశీలకులు ఫారం 12ద్వారా పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఆదివారం ఐడీవోసీ లోని కలెక్టర్ ఛాంబర్‌లో సూక్ష్మ పరిశీలకులకు పోస్టల్ బ్యాలెట్ జారీపై ఎల్‌డీఎం, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు ఆలీం, కుసుమ కుమారిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విధులు కేటాయించిన 306 మంది సూక్ష్మ పరిశీలకులకు ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తామని అన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు ధరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ జారీలో సలహాలు, సూచనలు నివృత్తి కోసం ఐదు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ హెల్ప్ డెస్క్‌లు 24 గంటలు పనిచేస్తాయని అన్నారు. సలహాలు, సూచనలు కోసం హెల్ప్‌డెస్క్‌లను సంప్రదించాలని ఆమె సూచించారు. సూక్ష్మ పరిశీలకులుగా ఎల్ఐసీ, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, బ్యాంకుల్లో పనిచేసే అధికారులను నియమించినట్లు చెప్పా రు. సూక్ష్మ పరిశీలకులకు



పోస్టల్ బ్యాలెట్‌పై ఏమైనా సమస్యలు వస్తే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డిని, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు ఆలీం, కుసుమకుమారిలను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం రామిరెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు ఆలీం, కుసుమ కుమారి, నాగలక్ష్మి, రమాదేవి, శ్రీనివాసయాదవ్‌లు పాల్గొన్నారు.

## ఈవీఎంల ర్యాండమైజేషన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో జరుగుతున్న ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈవీఎంలను అన్ని విధాలుగా పరీక్షించి పరిశీలించిన తర్వాతనే నియోజకవర్గాలకు పంపించాలని చెప్పారు. జిల్లాకు అధనంగా



500 ఈవీఎంలను పరిశీలించి ప్రాథమిక స్థాయి మొదటి దశ చెకింగ్ నిర్వహించి ఆయా నియోజకవర్గాలకు పంపనున్నట్లు చెప్పారు. రిజర్వుతో పాటు ఈవీఎంలు అవసరమైన నియోజకవర్గాలకు వినియోగించుకునేందుకు సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**కొత్తగూడెం క్రైం, నవంబర్ 26 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 30వ తేదీన జరగనున్న పోలింగ్ నేపద్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి స్థానిక కొత్తగూడెంలోని రామవరంలో ఉన్న మెట్టు ఫంక్షన్ హాల్‌లో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌కు ఆహ్వానం పలికారు. ముందుగా 26/11 ముంబై దాడుల్లో తీవ్రవాదులను పట్టుకోవడానికి వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు మౌనం పాటించి నివాళులర్పించారు. అదే విధంగా భార రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విశిష్టతను, రాజ్యాంగం ద్వారా ప్రజలు సాధించుకున్న హక్కుల గురించి, పోలీస్ శాఖ ప్రాముఖ్యతను గురించి ఎస్పీ వివరించారు. అనంతరం ఎన్నికల విధులు నిమిత్తం హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం బాద్యతగా, నిష్పక్షపాతంగా విధులను నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా వ్యవహరించాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. పోలింగ్ రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ టి.సాయిమనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, డీఎస్పీలు వెంకటేష్, రెహమాన్, రాఘవేంద్రరావు, రమణమూర్తి, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# జన సమూహంగా మారిన కాంగ్రెస్ ప్రచారం

**-కనుచూపు మేరకు కాంగ్రెస్,సిపిఐ శ్రేణులు -కదంతొక్కిన సిపిఐ, కాంగ్రెస్ నాయకులు -శంకర్‌నాయక్ అవినీతిపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు**





**మహబూబాబాద్,నవంబర్26,ప్రభాతవార్త**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో పలు వార్డులలో సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి భూక్య మురళినాయక్, డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిల ప్రచారం ఆదివారం జోరుగా కొనసాగింది. కాంగ్రెస్ ప్రచారానికి కోలాటాలు, నృత్యాలు, ఆటపాటలతో అడుగడుగునా పూలు చల్లుతూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో శంకర్‌నాయక్ చేయని అవినీతి అంటూ ఏమి లేదన్నారు. అనేక భూదందాలకు పాల్పడి చుట్టూప్రక్కల భూములన్ని లాక్కున్నాడని రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. అయితే ఈసారి మరల అధికారంలోకి వస్తే మనం నివసించే ఇళ్లను కూడా వదలడని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారం చెపట్టబోతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనంత అవినీతి గత పది ఏండ్లలో జరిగిందని ప్రజలు తమ ఓటుతో ఈ అవినీతిని అంతం చేయాలన్నారు. కాంగ్రెస్, సిపిఐ శ్రేణులను చూస్తేంటే నా గెలుపు ఖాయమైందని తెలిపారు. 2014లో రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసి మన పిల్లల బతుకులు బాగుపడుతాయని పార్టీలకు అతీతంగా పోరాడి తెలంగాణ తెచ్చుకుంటే ఏ ఒక్కరికి కూడా న్యాయం జరుగలేదన్నారు. 1200మంది బలిదానాలు చేసుకుంటేనే తెలంగాణ వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ ఇక తెలంగాణ పిల్లలు చనిపోవద్దని మనసు చలించి తెలంగాణలో పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసికూడా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారన్నారు. తెలంగాణ వస్తే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి రాష్ట్రం వచ్చాక తానే ముఖ్యమంత్రి అయి తెలంగాణను సర్వనాశనం చేశాడని విమర్శించారు. అనేక హామిలతో గద్దెనెక్కి ఇచ్చిన హామిలన్ని పూర్తిగా విస్మరించాం న్నారు. గత పదేండ్లలో ప్రజలకు చేసిందేమి లేదన్నారు. సంవత్సరానికి 300రోజులు ఫామ్‌హౌజ్‌లో పడుకొని 60రోజులు ప్రగతి భవన్‌లోనే ఉంటాడని, ఏ ఒక్క ప్రజాప్రతినిధికి అపాయిట్‌మెంట్ ఇవ్వడని ఆరోపించారు. కాంగ్రెస్ ఆరుగ్యారెంటిలకు ఆకర్షితులైన ప్రజలు పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటిలైన మహిలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల 2500, రూ.500లకే గ్యాస్‌సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతుభరోసా కింద ప్రతి ఏటా రైతులకు, కౌలురైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరిపంటకు బోనస్‌గా రూ.500 ఇస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత్ విద్యుత్ అందజేస్తామన్నారు. యువవికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు అందజేస్తామన్నారు. చేయూత కింద రూ.4వేలు అందజేస్తామన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క నిరుపేదకు సంక్షేమ పథకాలు అందలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లులేని ప్రతి ఒక్క నిరుపేదకు ఇళ్ల కేటాయిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో 90సీట్లు వస్తాయని అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అజయ్‌సారధి, విజయసారధి, కుమార్, కాంగ్రెస్ నాయకులు ఉమామురళినాయక్, వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీను, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, ప్రకాష్‌రెడ్డి, పోతురాజు, ప్రవీణ్, ముస్తాఫా, సురేష్, శనిగపురం వెంకట్‌రెడ్డి, రాము, మాలోతు నరేష్, లకావత్ పద్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రానున్నది ఇందిరమ్మ రాజ్యం



**గార్ల, నవంబర్26 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన కాంగ్రేస్ పార్టికి ప్రజలు అత్యధిక మెజార్టితో పట్టంకట్టనున్నారని, రాష్ట్రంలో ఇంధిరమ్మ రాజ్యం తిరగి రానున్నదని కాంగ్రేస్‌పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య ధీమావ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్‌షోకు భారిసంఖ్యలో ప్రజలు, గిరిజన, మహిళలు బిందెలతో నృత్యం చేస్తు, కోళాట నృత్యాలు, హరతులు పట్టి అహ్వానం పలికగా జన సమూహం మద్యలో రోడ్‌షో నిర్వహించి మాట్లాడారు. కాంగ్రేస్ పార్టి ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలు మహిళలకు నెలకు 2500రూ.లు, కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి ప్రజలను పీడించి వసూలు చేస్తున్న గ్యాస్‌సిలిండర్‌ను 500రూ.లకే కాంగ్రేస్ ప్రభుత్వం అందించనున్నదని, వృద్దులకు 5వేలు ఆసరాపించన్, ఆరోగ్యశ్రీ కింద 10లక్షలు వైద్యఖర్చులు భరించనున్నదని స్పష్టం చేశారు. ఇండ్లులేని పేదలకు నిర్మాణానికి 5లక్షలు, ముందస్తు పెట్టుబడి సహాయంగా 16వేలు, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ప్రతియేటా 2లక్షల ఉద్యోగాలు, ప్రతిఇంటికి ఉద్యోగం, అధికారంలోకి రాగానే ఆరుగ్యారంటీ పథకాలను తక్షణమే అమలు జరిగే విధంగా కాంగ్రేస్‌పార్టి పూనుకుంటుందని, బిఆర్ఎస్‌పార్టి లాగా ఇచ్చిన హమీలను విస్మరించదని ప్రజల శ్రేయస్సుగా ప్రభుత్వం నడుపనుందని, నీళ్ళు, నిధులు, నియామకాలే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టి అధికారంలోకి వచ్చి అమలు చేయాల్సిన పథకాలను గాలీకి వదిలేసారని, ఉద్యోగాలు పూర్తి చేయక నిరుద్యోగులను మోసం చేసిందని, బెల్టుషాపులతో మద్యం విచ్చలవిడిగా ఏర్పాటు చేసి తాగుడుకి బానిసలను చేసిందని ఆరోపించారు. బిఆర్ఎస్ పదేండ్ల నియంత, ప్రజా వ్యతిరేక పాలనతో విసిగి పోయారని కెసిఆర్ కల్లబొల్లి మాటలకు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని రానున్న ఎన్నికల్లో ఓటుతో తగిన గుణపాటం చెప్పనున్నారన్నారు. కాంగ్రేస్‌తోనే రాష్ట్రం సుభిష్టంగా ఉంటుందని, కాంగ్రేస్ ప్రజా పాలనను గెలిపించుక తీరాలని కోరారు. కాంగ్రేస్ మండల అద్యక్షులు ధనియాకుల రామారావు అద్యక్షతన నిర్వహించిన రోడ్‌షో కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి, వైఎస్సార్‌టిపి ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు సుజాత, జడ్పిటిసి జాటోత్ ఝాన్షిలక్ష్మి, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, వైస్‌ఎంపిపి, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసీలు మాళోత్ వెంకట్‌లాల్, పసుపులేటి సుజాత, టిడిపి మండల అద్యక్షులు కృష్ణారెడ్డి, సత్యం, కాంగ్రేస్, సిఇపై, టిడిపి నాయకులు గుండా వెంకటరెడ్డి, భూక్య నాగేశ్వరావు, శీలంశెట్టి ప్రవీణ్, భూక్య రాంసింగ్, హాతీరాం, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, గుగులోత్ శ్రీనివాస్, గంగావత్ రాంసింగ్, తోడేటి శ్రీనివాస్, బాదావత్‌రవి, పల్లానర్సయ్య, మురళి, జంగంశ్రీను, జంపాల వెంకన్న, తదితరులున్నారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



**మరిపెడ,నవంబర్26,ప్రభాతవార్త**

ప్రజలు అభివృద్ధిని చూసి ఆలోచించి ఓట్లు వేయాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటి పరిధిలోని 15వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మళ్లి పోటీ చేయనని ఇదే చివరిసారి ఆశీర్వదించి గెలిపిస్తే మిగిలిన పనులను పూర్తి చేస్తానన్నారు. నేను పక్కా లోకల్ కబట్టి కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటానన్నారు. కాంగ్రెస్ నాయకులు పనికట్టుకొని నాన్‌లోకల్ అభ్యర్థి ప్రజలను మభ్యపెడుతున్నారని వారి మాటలను ఎవరు నమ్మొద్దన్నారు. ప్రజలు దేవుళ్లుగా భావించే నాకు మీ సేవ చేయడానికి చివరి అవకాశం కల్పించాలని కోరారు. ముచ్చటగా మూడవసారి సిఎం అయిన వెంటనే అన్నపూర్ణ పథకం కింద తెల్లకార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తామని, కేసిఆర్ భీమా కింద రూ.5లక్షల భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూరకుమారి, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కె.మహేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, 15మంది వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కాంగ్రెస్ ప్రచారంలో ఉర్రూతలూగించిన కార్యకర్తలు



**మహబూబాబాద్,నవంబర్26,ప్రభాతవార్త**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డులో కాంగ్రెస్ ప్రచారం ఆదివారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్ సోదరి లకావత్ పద్మ మంగళహారతితో ఘనస్వాగతం పలికింది. నృత్యాలు, డప్పుచప్పుళ్లతో పూలు చల్లి, ఆటపాటలతో కాంగ్రెస్ ప్రచారం ఉర్రూతలూగింది. అన్న విజయాన్ని కాంక్షిస్తూ విజయ తిలకం దిద్దారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. గడప గడపకు ప్రచారంలో భాగంగా ప్రజల నుండి వస్తున్న ఆధరణను చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి ఎదురులేదని తేటతెల్లమైందన్నారు. ఇదే జోరు మరో రెండురోజులు కొనసాగించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అవ్వలకు, తాతలకు కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తును చూపెడుతూ మీ బిడ్డకు ఈ నెల 30 జరిగే పోలింగ్‌లో ఓటు వేయాలని ప్రతి ఒక్కర్ని అభ్యర్థించారు. పెన్షన్ పెంపుపై వివరిస్తూ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4వేలు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటిలను పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే అమలు చేస్తామన్నారు. వారి వెంట ప్రవీణ్, ముస్తాఫా, వెంగల్, వెంకన్న, కిషన్, బంజర వెంకట్‌రెడ్డి, ఉపేందర్, యాకాంబ్రం, భాస్కర్, నరేష్, సురేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి ఆరు పథకాలు ఎంతో మేలు

**-రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**-టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి**



**మహబూబాబాద్‌రూరల్,నవంబర్26,ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రెడ్యాల గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటిలను ప్రజలకు వివరించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీని ఆదరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫి చేస్తామన్నారు. భూములను దొచుకుంటున్న వారిని ఇంటికి పంపాలన్నారు. ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ లక్షల కోట్ల దోపిడికి గురైందన్నారు. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థి మురళినాయక్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

సమస్యలను మరచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కెఆర్ఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు మంత్రి ప్రగడ, భరత రావులు అన్నారు. ఆదివారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నవంబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని, ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కోరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టిన రోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. అనంతరం పుట్టిన రోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై.లక్ష్మీనరసయ్య, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, చిగురుపాటి వరప్రసాద్‌రావు, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, అమృత రెడ్డి, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలంతా సైనికులలా పని చేయాలి: భాస్కరరావు

**అనంతగిరి ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా సైనికులలా పనిచేసి కోదాడ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ విజయానికి కృషి చేయాలని అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ ఇన్చార్జి తుమ్మలపల్లి భాస్కరరావు అన్నారు. ఆదివారం వాయిల, సింగవరం గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామంలో కార్యకర్తలంతా కష్టపడి పనిచేసి మల్లయ్య యాదవ్ విజయానికి కృషి చేసి ఇటీవల గ్రామంలో పార్టీలు మారిన నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ బుర్రా రజిత, బుర్రా చిన వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ బుర్రా స్రవంతి, పెద్దగొల్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న, వార్డు సభ్యులు బొడ్డుపల్లి ప్రవీణ్, మేళ్ళ చెర్వు గురవయ్య, మన్నెం లింగయ్య, మండల యూత్ కార్యదర్శి కంటు శ్రీకాంత్, గ్రామ యూత్ అధ్యక్షుడు బొర్రా యశ్వంత్, బీఆర్ఎస్ నాయకులు కంటు చిన నాగేశ్వరరావు, గూడపూరి పున్నయ్య, కాకాని వెంకటేశ్వర్లు, దేవులప్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**మఠంపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త**

మండలవ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు ఆదివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చౌటపల్లి, ఎదవీడు, మఠంపల్లి, మట్టపల్లి శివాలయాల్లో భక్తులు కార్తీక పౌర్ణమి వేడుకల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు దేవాలయాల్లో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. మట్టపల్లి మహాక్షేత్రం లోని శివాలయంలో శ్రీపార్వతి రామలింగేశ్వరస్వామివారి కళ్యాణం, జ్వాలా తోరణం కార్యక్రమాలను శాస్రోక్తంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలనుండి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయాలకు చేరుకొని పూజలల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, అర్చకులు మార్తి దుర్గాప్రసాద్, లక్ష్మి నర్సింహమూర్తి, నాగభూషణం, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమూల్యమైన ఓటును అమ్ముకోవద్దు

**మునగాల, ప్రభాతవార్త :**

అమూల్యమైన ఓటు హక్కును అమ్ముకోవద్దని పద్మశాలి సంఘం నాయకులు గద్దె సత్యనారాయణ అన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ .. ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఎన్నికలో ఓటు హక్కు కీలకమైందని, ఓటును నోటుతో అమ్ముకోకుండా పవిత్రమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచనతో ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ఓటును వినియోగించుకున్నట్లు అయితే ఓటరు యొక్క మానసిక సంతృప్తితో పాటు ఓటు సద్వినియోగం చెందుతుందని అన్నారు. రాజకీయ నాయకులు డబ్బులకు మారేతారే తప్ప, ఓటరు మారడనే నానుడి వచ్చే విధంగా ప్రజలే తగిన విధంగా ఓటును వినియోగించుకుని అభ్యర్థి

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

**అనంతగిరి ప్రభాతవార్త:**



తెలంగాణ శబరిమలగా విరజిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం 35వ రోజు నిర్వఘ్నం కొనసాగింది. ఆదివారం మొఘలాయికోట వాస్తవ్యులు సింగారెడ్డి కార్తీక్ రెడ్డి, చందనలు వారి పుట్టిన రోజు సందర్భంగా దాతలుగా వ్యవహరించారు. సుమారుగా 150 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, యరసాని రవి, పాలిక నరసింహారావు, రామకృష్ణ, అంతయ్య, సతీష్, ఆశీర్వాదం, బాలకృష్ణ, అప్పిరెడ్డి, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీ చేరిక



**మునగాల, ప్రభాతవార్త :**

మునగాల మండలం కేంద్రంలో బీఆర్ఎస్ సమావేశంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి ఆదివారం భారీగా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ కండువాలు కప్పుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముస్లీం, మైనార్టీ సభ్యులు, ముస్లీం సోదరులు, తదితర రాజకీయ పార్టీ నాయకులు చేరారు. ఈ కార్యక్రమంలో పాషా, సైదా, జాని, హుస్సేన్, నాగుల్‌మీరా, నాగుల్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



**నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, మాజీ రీజియన్ చైర్మన్ సుందరి నాగయ్యలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరులకు, కులాలకు, మతాలకతీతంగా రూపొందించిన గొప్ప మేధావిడా.బిఆర్.ఆర్‌బేద్కర్ అని తెలిపారు. భారత రాజ్యాంగం లిఖిత రాజ్యాంగం అని ఇది భారత పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం కల్పించిన గొప్ప వ్యక్తి బిఆర్.అంబేద్కర్‌అని కొనియాడారు. భారత రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులందరు మీ తల్లిదండ్రుల యొక్క ఓటును ఖచ్చితంగా వేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటప్పయ్య అధ్యక్షత వహించగా లయన్స్ క్లబ్ ఛార్టర్ట్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, జోన్ చైర్మన్ యడవెల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ క్లబ్ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, క్లబ్ సభ్యులు జి.రంగారెడ్డి, విశ్వనాధ్, రవీందర్‌రెడ్డి, ఎస్‌కె.యూసఫ్, ఉపాధ్యాయులు ఎ.అయోధ్య, పి.భరత్‌కుమార్, వి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు పాల్గొన్నారు.

## ఉచిత పథకాలే శ్రీరామ రక్ష

**మునగాల, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రజలకు కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు శ్రీరామరక్షగా ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో తాడ్వాయి, మునగాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామ స్థాయి నుండి ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలన్నారు. కేసిఆర్ ప్రభుత్వం నిరుపేదలకు కావాల్సిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి ప్రవేశపెట్టిందని అన్నారు. గత పాలకులు చేయనటువంటి పనులను కేసిఆర్ చేసి ప్రజలకు సుపరిపాలన అందించారన్నారు. రైతు సంక్షేమం కోసం కేసిఆర్ ముందుండి నడిపిస్తున్నారని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షల భీమా, కళ్యాణలక్ష్మి, రైతు బంధు, రైతు భీమా, తదితర సంక్షేమ పథకాలు చేపట్టి ప్రతి ఇంటా పథకాలు సమర్ధవంతంగా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుంకరి అజయ్‌కుమార్, కట్ట సతీష్, రమేష్, తుడుం కృష్ణ, ఎల్.పీ.రామయ్య, ఉపేందర్, ఆంజనేయులు, ఉపేందర్, తొగరు సీతారాములు, పాల్గొన్నారు.

# నేడు శివాలయంలో లక్ష దీపోత్సవం



**గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త**

గూడూరులోని సనాతన శివాలయంలో ఎప్పటిలానే ఈ సంవత్సరం కూడా కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 27న ఈ వేడుక నిర్వహించేందుకు ఆలయ కమిటి నిర్ణయించింది. వాస్తవానికి ఈ సంవత్సరం పౌర్ణమి తిథి రెండు రోజులు ఉండడంతో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని ఏరోజున జరుపుకోవాలనే మీమాంస ఏర్పడింది. ఈ వ్యవహారంపై గత కొన్ని రోజులుగా పండితులు చెపుతున్న అంశాలపై ప్రజలు ఆసక్తిగా దృష్టి సారిస్తున్నారు. అయితే స్థానిక శివాలయంలో కార్తీకపౌర్ణమి వేడుకను ఈనెల 27ననే నిర్వహించేందుకు నిర్ణయించి అందుకు సంబంధించిన ఏర్పాట్ల వైపు ఆలయ కమిటి ధృష్టి సారించింది. పౌర్ణమి, పాడ్యమి రెండు తిథులు ఒకే రోజు ఉంటున్న సోమవారం రోజును మహా కార్తేకిగా కూడా చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం నుండి శివాలయంలో సుప్రభాత సేవ మొదలుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. ఆరోజు సాయంత్రం ఆకాశదీపావిష్కరణ తర్వాత ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల లఘు కళ్యాణోత్సోవాన్ని నిర్వహించి ఆ తర్వాత జ్వాలాతోరణ కార్యక్రమం నిర్వహించేందుకు ఆలయ కమిటి నిర్ణయించింది. శివ కల్యాణం తర్వాత ఆలయ ప్రాంగణంలో లక్ష దీపోత్సవాన్ని కూడా కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయంలో జరిగే ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటి విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం పౌర్ణమి తిథి ఉండడంతో పట్టణంలోని పలు నివాసగృహాల ముందు గృహిణులు కార్తీక దీపాలను పెట్టి తులిసమ్మలకు పూజలు చేసారు.




# బిజెపి అధికారంలోకి వస్తేనే అమరులకు నివాళి

**-రూ.1.30లక్షల కోట్ల స్కాంలో కేసిఆర్‌ను ఉరితీయాలి**
**-బీసీ, సీఎం కావాలంటే కాళీప్రసాద్‌ను గెలిపించండి**
**-మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

**పరకాల, నవంబర్ 26, ప్రభాతార్త**

బిజెపి అధికారంలోకి వస్తేనే అమరవీరులకు నిజమైన నివాళి అని రూ.1.30 లక్షల కోట్ల స్కాంలో ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఉరితీయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆక్రోశం వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ బీసీ సీఎం కావాలంటే డాక్టర్ కాళీప్రసాద్‌ను గెలిపించాలని బిజెపి పార్టీ బీసీలకే ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని స్పష్టం చేసిందన్నారు. పేద బడుగు బలహీణ వర్గాలకు గత పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు ఇవ్వలేని అధికార పార్టీకి ప్రభుత్వాన్ని నడిపే అర్హత లేదన్నారు. దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడు ఎకరాల భూమి నిరుద్యోగ బృతం రైతులకు ఉచిత ఎరువులు అంటూ దొంగ హామీలతో గద్దెనెక్కిన కేసిఆర్ అన్ని వర్గాలను అమోసం చేశాడన్నారు. దళితబందు పేరుతో దళితుల నుండి కమీషన్లకై పోటీపడి బిఆర్ఎస్ కోట్ల రూపాయలు దండుకున్నారన్నారు. గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత మోడిదే అని చెప్పారు. తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి హామీతో వస్తున్న భారతీయ జనతా పార్టీకి అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపాలని కోరారు. బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు ఏ ఒక్కటి అమలు కాలేదని, దళితును మోసం చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్‌ను గద్దెదించాలని అలాగే చల్లా ధర్మారెడ్డిని నియోజకవర్గం నుండి ఇంటికి తరిమికొట్టాలని ప్రతి ఒక్కరు ఓటు బ్యాంకుతో బుద్దిచెప్పాలని అన్నారు. నియోజకవర్గంలో బిజెపి పార్టీ నుండి టిక్కెట్ రాకపోయిన ఇదే పార్టీలో కొనసాగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్ నాయకత్వంలో భారీ మెజార్టీతో గెలిపించడానికి తనకు మద్దతుగా ఉంటానని అన్నారు. ప్రకాష్‌రెడ్డి బిజెపి నుండి టిక్కెట్ వచ్చినప్పటికి పార్టీని మోసం చేసి కాంగ్రెస్‌లోకి చేరానని అతన్ని గ్రామాల్లోకి వస్తే తరిమికొట్టాలని అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి.జయంత్‌లాల్, దార్న నారాయణదాసు, దూబాసి వెంకటస్వామి, ఎర్రం రామన్న, సిరంగి సతీష్, గాజుల నిరంజన్, కుక్కల విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌లోకి మాజీ ఎంపిటిసి సమ్మక్క



**గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త**

గూడూరుకు చెందిన మాజీ ఎంపిటిసి సభ్యురాలు, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు అయిలబోయిన సమ్మక్క ఆదివారం ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిలు సమ్మక్కకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్‌రెడ్డి, యాకుబ్‌పాషా, బుడిగె సతీష్, కన్నెబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పలు గ్రామాల్లో కూడా పలువురు ఆదివారం కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డిలు తెలిపారు.

# గుండెంగలో ఎమ్మెల్యేకు నిరసనసెగ



**గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని గుండెంగ గ్రామంలో మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు నిరసన సెగ ఎదురైంది. ఎన్నికల ప్రచారం కోసం ఆదివారం ఆ గ్రామానికి చేరుకున్న శంకర్‌నాయక్‌ను అక్కడి సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. రోడ్డుపై ముళ్ల కంప పెట్టి అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ జిందాబాద్.. శంకర్‌నాయక్ గోబ్యాక్ అంటూ నినదించారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ రాణాప్రతాప్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకున్న పోలీసులు సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్‌తో పాటు ఆందోళనకారులకు నచ్చజెప్పి వారి ఆందోళన విరమింపజేసారు. ఈ సందర్భంగా రవిసింగ్ మాట్లాడుతూ ఈ పదేళ్లలో ఎమ్మెల్యే ద్వారా తమకు ఎలాంటి లబ్ది జరగలేదని ఆరోపించారు. అందుకే ప్రచారానికి రావద్దని అడ్డుకున్నట్లు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం గ్రామంలో యదావిధిగా కొనసాగింది.

# కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే సింగరేణికి చీకటి రోజులు వస్తాయి

**- టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మితే సింగరేణి సంస్థకు చీకటి రోజులు వస్తాయని టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. ఆదివారం యైటింక్లయిన్ కాలనీలోని టిబిజికెఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల మీద ఉన్న మమకారంతో కార్మికుల పక్షపాతిగా ఉన్న ముఖ్యమంత్రి కెసిఆర్ సింగరేణి కార్మికులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. కోల్ ఇండియా సంస్థ కార్మికులకు లేని సౌకర్యాలు అనేకం సింగరేణి కార్మికులు పొందుతున్నారని ఆయన తెలిపారు. సింగరేణికార్మికులకు ఏ సంస్థలో లేని విధంగా లాభాల వాటాను కూడా అధికంగా పెంచారని తెలిపారు. 1999 నుంచి లాభాలు గడిస్తున్న సింగరేణి సంస్థ కేవలం 10శాతం మాత్రమే నికర లాభాల నుంచి కేటాయించే సంప్రదాయం కాంగ్రెస్ పాలన 2014 వరకు ఆరు శాతం పెంచి 16శాతంకు పరిమితం చేసిందని తెలిపారు. తెలంగాణ వచ్చాక సిఎం కెసిఆర్ నాయకత్వంలో 32శాతం పెంచారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ హయాంలోని విఆర్ఎస్ గోల్డెన్ షేక్ హ్యాండ్ ద్వారా అనేక మంది కార్మికులను తీసివేయడం, అనేక ప్రభుత్వ రంగ సంస్థలు మూత పడటం జరిగిందని అన్నారు. లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారని అన్నారు. కార్మికులకు అదనపు డిమాండ్లను అనేకం ఇచ్చారని, ఆగిపోయిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి ప్రారంభించారని, మెడికల్ ఇన్‌వాలిడేషన్ చేస్తూ దాదాపు 15వేల మంది కార్మికులకు నూతనంగా ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అయితే హ్యాట్రిక్ సాధించిన ఘనత సింగరేణి కార్మికులకే దక్కుతుందని, దీని కోసం కార్మికులతా కృత నిశ్చయంత పని చేయాలని, స్థానిక రామగుండం నుంచి కోరుకంటి చందర్‌ను రెండవ సారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్జీ 2 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేంలో నాయకులు మాదాసి రామ్మూర్తి, చెరుకు ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్ రావు, కొంగర రవీందర్, హమీద్, సంపత్ రెడ్డి, బేతి చంద్రయ్య, ముసుకుల అనిల్ రెడ్డి, ఆకుల రాజిరెడ్డి, బుద్దార్తి బాపు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పట్టణశాఖ ఉపాధ్యక్షులుగా కొమురయ్యయాదవ్

**నెల్లికుదురు, నవంబర్26, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన కాంగ్రెస్ నెల్లికుదురు పట్టణశాఖ ఉపాధ్యక్షులుగా ఆకుల కొమురయ్యయాదవ్‌ను నియామకం చేసినట్లు మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఆయనకు నియామక పత్రాన్ని మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్, పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్యలు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన కొమురయ్య మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థి మురళినాయక్ గెలుపు కోసం కృషిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్పొరేషన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పవన్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా దాముక పవన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం పార్టీ పట్టణ అధ్యక్షుడు బొంతల రాజేష్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా ఆయన నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. నియమకానికి సహకరించిన దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, సీనియర్ నాయకుడు కాల్వ లింగస్వామికి, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామికి, వర్కింగ్ ప్రెసిడెంట్ పాతపల్లి రవి, తిప్పారపు శ్రీనివాస్, 41వ డివిజన్ అధ్యక్షుడు ఫజల్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ శివ, యూత్ నాయకుడు జంజరల అజయ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్

*జనగామ టౌన్, నవంబరు 26 ప్రభాతవార్త*

జనగామ పట్టణంలోని పోలింగ్, కౌంటింగ కేంద్రాలను జనగామ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ పి.రమణ సరస్వతి ఐఏఎస్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆదివారం జనగామ పట్టణంలోని అంబేద్కర్‌నగర్, ప్రెస్టన్ కాలేజీ, రైల్వేస్టేషన్ దగ్గర జూనియర్ కాలేజీ, పెంబర్తిలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌కేంద్రాలు, పెంబర్తిలోని (వీబీఐటీ) మహాత్మా జ్యోతిరావుపూలే జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ పి.రమణ సరస్వతి ఐఏఎస్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలింగ్‌కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని దివ్యాంగుల కోసం ర్యాంపు



నిర్మించాలని, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మహాత్మా జ్యోతిరావుపూలే జూనియర్ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి కౌంటింగ్‌కు కావాల్సిన ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బందికి కావాల్సిన వసతులు కల్పించి మిగిలి ఉన్న పనులను వెంటనే పూరినతచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏబీవీ డిగ్రీ కళాశాలలో మైక్రో అబ్జర్వర్లకు, (ఓపీఓ) ఆధార్ ఓలింగ్ ఆఫీసర్లకు జరుగుతున్న శిక్షణ తరగతులను, ఫెసిలిటేషన్ సెంటర్, మోడల్ పోలింగ్‌కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపై తగిన సూచనలు జారీచేశారు. జనగామ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏమైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే తన నంబర్ 8121278146ను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్ర మంలో జనగామ తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది ఉన్నారు.

# పలు గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

*భూపాలపల్లి, నవంబర్26, ప్రభాతవార్త*



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రశాంతంగా నిర్వహించటం కోసం భూపాలపల్లి పోలీసులు ఆదివారం పలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ ఏ రాములు ఎన్నికలకు ముందు, ఎన్నికల రోజు పోలీసులు, సాయుధ బలగాలు నిర్వహించాల్సిన విధులను వారికి వివరించారు. అనంతరం మండలంలోని కాసీంపల్లి, గడ్డిగానిపల్లి, జంగేడు, కొంపల్లి, గుడాడుపల్లి, వజినపల్లి గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గిరిజన తండాల అభివృద్ధి

మొదటి పేజి తరువాయి

ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభు త్వాల కంటే భిన్నంగా బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు. ముఖ్యంగా గిరిజన తండాలు, ఆవాస ప్రాంతాలకు ఎంతో మహర్దశ వచ్చిందన్నారు. తండాలను గ్రామ పంచా యతీలుగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అన్నారు. అంతేగాక త్రాగునీరు, సాగునీరుతో





పాటు తండాల్లో సీసీ రోడ్లు వేయించామన్నారు. అంతేగాక ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్ని అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత ముఖ్య మంత్రి కేసిఆర్‌ది అన్నారు. ఇలానే రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి పనులు చేపడు తామన్నారు. ఇందుకు ప్రజలు చేసిన అభివృద్ధిని చూసి మరోసారి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్య ర్థులను గెలి పించాలన్నారు. అనంతరం తండాలో ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి మండల ఇంచార్జి రాయిడి రవీందర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, బాల్నె వెంకన్న, గ్రామ సర్పంచ్ బోడ సమ్మునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ల కేటాయింపు

మొదటి పేజి తరువాయి



బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ల కేటాయింపు (ర్యాండమైజేషన్) జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా ఆదివారం కేటాయించారు. ఈసందర్భంగా (098) జనగామ నియోజకవర్గానికి 30 సియులు, (099)స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి 25 సియులు, (100)పాలకుర్తి నియోజకవర్గానికి 10బీయులు, 30సీయులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్‌లో నుంచి మొత్తం 10బ్యాలెట్ యూనిట్లు, 85కంట్రోల్ యూనిట్లు అదనంగా కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, ఎన్ఐసీ జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఉడుత రవి, కలెక్టరేట్ ఏవో పి.రవీందర్, ఈడీఎం దుర్గారావు, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు చర్యలను ఖండించాలి ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి

## ఏఎస్పీ సంకీర్త్

*ఏటూర్‌నాగారం, నవంబర్ 26, ప్రభాతవార్త:*

మావోయిస్టు చర్యలను ఖండించాలని 30 జరగనున్న ఎన్నికలను శాంతియుత వాతా వరణంలో నిర్వహించుకోవాలని ఏఎస్సీ సంక్తీర్త్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మావో యిస్టు పార్టీ రాబోయే ఎన్నికలను బహిష్క రిస్తున్నట్లు కరపత్ర రూపేనా విడుదల చేసినట్లు తెలిపారు. మావో యిస్టులు వారు వారి వ్యూ హాలను అమలు చేయడానికి కుంజా తిరు మల్ అలియాస్ నరేందర్ , కొవ్వాసి గంగ అలి యాస్ మహేష్, ముస్కకి దేవల్ అలి యాస్ కరుణాకర్, వెట్టి దేవా అలియాస్ బాలు, కొట్టం అరుమల్ అలియాస్ సంజీవ్, మరియు వెట్టి లక్ష్మా అలియాస్ కల్లులతో ప్రత్యేక యాక్షన్ టీమ్‌గా ఏర్పాటై ఇటీవల ఈ టీమ్



తెలంగాణ సరిహద్దులు దాటి మన ఏరియాలకు ప్రవేశించి నట్లు సమాచారం. ఈ యాక్షన్ టీమ్ ములుగు జిల్లాలోని ఎన్నికల విధుల్లో నిమఘ్నమైన భద్రతా సిబ్బందిని హత మార్చడంతో పాటు ప్రజా ప్రతినిధులు రాజకీయ నేతలను హత మార్చడంతో పాటు ప్రజలలో భయాందోళనలు రేకెత్తిస్తూ రానున్న ఎన్నికలను భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారే సమాచారం ఉందన్నారు. ఇటీవల సెప్టెంబర్ 26న మావోయిస్టు వారు పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి ప్రవేశించి నేరం చేయడానికి ప్రవేశించినప్పుడు మేము వారిని విజయవంతంగా ఎదుర్కొని ఛత్తీష్‌గడ్‌కు పరిగెత్తేలా చేశామని తెలిపారు. డ్రోన్ కెమెరాల నిఘా, కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్, టెక్నికల్ వెహికల్ చెకింగ్స్, ఏరియా డామినేషన్ మొదలైన ఆపరేషన్స్ చేయడంలో నిమఘ్న మయ్యామని తెలిపారు. జరగనున్న ఎన్నికలు స్వేచ్ఛగా, నిస్పక్ష పాతంగా నిర్వహించాలన్నదే మా లక్ష్యం. ఇందుకోసం మా పోలీస్ సిబ్బంది తమ ప్రాణా లను సైతం పనంగా పెట్టి పగలు, రాత్రి తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్నారని ములుగు జిల్లా ప్రజలు మావోయిస్టు హింసలను అరికట్టేందుకు మరియు ఎన్నికలు విజయంతం చేసేం దుకు పోలిస్‌లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి

హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికలలో విధులలో పాల్గొనే సిబ్బందికి పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్‌కు ఒక రోజు ముందు చేరుకునే ఎన్నికల ఉద్యోగులకు పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికలలో విధులలో పాల్గొనే అధికారులకు సిబ్బందికి సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు కేంద్రాల వసతుల కల్పన గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్దాశుక్లా, వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవార్గల రిటర్నింగ్



అధికారులు రమేష్, శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

*ప్రభాతవార్త- సుబేదారి:*



హన్మకొండ జిల్లా సుబేదారి కలెక్టరేట్ కార్యా లయంలో భారత రాజ్యాంగ దినోత్స వాన్ని ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లా డుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదిన ఆమోదం పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని ఉద్యో గస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ ప్రజమైన మేము సార్వభౌమా ధికారాన్ని సౌభ్రత్వాన్ని, సర్వబౌమ సామ్రాజ్యవాద, ప్రజాస్వామ్య లౌఖిక గణతంత్ర, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని బావ ప్రకటనను స్వేచ్ఛ సమానత్వాన్ని అందించే విధంగా మా యొక్క బాధ్యతను నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నామని ఉద్యోగులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్లా, డీఆర్వో గణేష్, పరకాల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.